# చక్కెర రంగాన్ని సరళీకృతం చేయడం వల్ల చెరకు రైతులకు ప్రయోజనాలు

## చర్చా పత్రం
## భారత రైతు సంఘాల సమాఖ్య (సిఐఎఫ్ఎ)

### ఐక్యతే బలం - జ్ఞానమే శక్తి
### సమస్యను అర్థం చేసుకోండి - ఐక్యంగా పనిచేయండి


రిజిస్టర్డ్ ఆఫీస్ :
పి.చెంగల్‌రెడ్డి, సెక్రటరీ జనరల్
భారత రైతు సంఘాల సమాఖ్య (సిఐఎఫ్ఎ)
8/32, సౌత్ పటేల్‌నగర్
న్యూఢిల్లీ -110 008
ఫోన్ : 011 25842111;
ఫ్యాక్స్ : 011 25842123

ఇ-మెయిల్ :

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ :
పి.చెంగల్‌రెడ్డి, సెక్రటరీ జనరల్,
భారత రైతు సంఘాల సమాఖ్య (సిఐఎఫ్ఎ)
ఫ్లాట్ నెం.209, విజయాటవర్స్
శాంతినగర్,
ఫోన్ :040 23319643
ఫ్యాక్స్ :040 23378047
హైదరాబాద్ - 500 028
వెబ్‌సైట్ :

| క్రమ సంఖ్య | శీర్షిక | పేజీ |
|---|---|---|
| 1 | ఉపోద్ఘాతం భారత రైతుల వ్యధ | |
| 2 | చెరకు రంగ సరళీకరణ కోసం భారతరైతు సంఘాల సమాఖ్య ఎందుకు చర్చ ప్రారంభిస్తోంది | |
| 3 | 2012 మే నుంచి నవంబర్‌దాకా సహకార, ప్రైవేట్‌రంగ చక్కెర కర్మాగారాలతో కలిసి సిఐఎఫ్ఎ కార్యకలాపాలు (చెరకు రైతుల సంఘాలు) | |
| 4 | డా॥సి.రంగరాజన్ కమిటీకి విజ్ఞాపన | |
| 5 | భారత చెరకు రైతులు ముందున్న సవాళ్లు | |
| 6 | ప్రస్తుత వ్యవస్థలో చక్కెరరంగం ఎదుర్కొంటున్న సమస్యలు | |
| 7 | భారత చెరకు రైతులను సంఘటితం చేస్తున్న సిఐఎఫ్ఎ | |
| 8 | రైతులు (చెరకు రైతులు) రాజకీయనాయకలు- అధికారులు-పరిశ్రమ | |
| 9 | చెరకు రైతులు, చక్కెర పరిశ్రమ మధ్య సామరస్యం వల్ల ప్రయోజనాలు | |
| 10 | చెరకు రైతులు, చక్కెర పరిశ్రమ మధ్య సామరస్యానికి సిఐఎఫ్ఎ కృషి | |
| 11 | చక్కెర పరిశ్రమ సామాజిక బాధ్యతకు అవకాశం | |
| 12 | భవిష్యత్ చక్కెర సాంకేతికతలు | |
| 13 | డా॥రంగరాజన్ కమిటీ | |
| 14 | చక్కెర సముదాయాల అభివృద్ధికి భవిష్యత్ అవకాశాలు | |
| 15 | చక్కెర ఎస్‌సిజెడ్‌ల ఏర్పాటు | |
| 16 | ప్రస్తుత కంట్రోళ్లు, నియంత్రణలు : వెవీ చక్కెర బాధ్యత/పిడిఎస్ చక్కెర సేకరణ | |
| 17 | నిత్యావసర సరుకుల చట్టాల నుంచి చక్కెర తొలగింపు | |
| 18 | నియంత్రిత విడుదల యంత్రాంగం, రవాణా మొదలైనవి. | |
| 19 | మొలాసిస్ మార్కెటింగ్, శుద్ధిపై నిబంధనల తొలగింపు | |
| 20 | దీర్ఘకాలిక ఎగుమతి విధానం | |
| 21 | చక్కెర అభివృద్ధి నిధి | |
| 22 | ఎ.థెనాల్ ధరకు పెట్రోల్ ధరతో లంకె | |
| 23 | విద్యుత్ సహ ఉత్పత్తి | |
| 24 | జనపనీర సంచుల్లోనే చక్కెర సరఫరా అన్న నిర్బంధం తొలగింపు | |
| 25 | 1950-1990 మధ్య వ్యవసాయ అభివృద్ధి | |
| 26 | సేవా, పారిశ్రామిక రంగాలకే ఉపకరించిన సరళీకరణ | |
| 27 | వ్యవసాయంపై కొనసాగుతున్న నియంత్రణలు | |

28 రైతులకు సబ్సిడీల భ్రమ
29 వ్యవస్థీకృత రంగం బేరమాడే శక్తి
30 భారత్‌లో కులాల స్థానాన్ని ఆక్రమించిన వర్గాలు
31 రాజకీయాలపై అవగాహన- రాజనీతి అంటే ఏమిటి?
32 రాజకీయ వ్యవహారాల్లో జోక్యాన్ని రైతులు పరిమితం చేసుకోవాలి
33 స్వచ్ఛంద సంస్థల ద్వంద్వ ప్రమాణాలు
34 భారత్‌ను రక్షించే సాంకేతికతలు
35 సాంకేతికతల మహత్తరత ఏమిటి? భారత్ 30 ఏళ్లనుంచే జన్యుమార్పిడి పదార్థాలు వీడుతోంది.
36 చిల్లర వ్యాపారం (సూపర్ బజార్ల)లో భారతరైతులకు విదేశీ ప్రత్యక్షపెట్టుబడి (ఎఫ్‌డిఐ) ఎందుకు అవసరం?
37 భారీ పెట్టుబడులు లేకుండా వ్యవసాయరంగం నిలదొక్కుకోలేదు
38 వ్యవసాయ రంగాన్ని పట్టించుకోని సరళీకరణ
39 సరళీకరణ యుగంలో రైతుల నిర్లక్ష్యం వల్ల పరిణామాలు
40 రైతులపై జాతీయ కమిషన్ నివేదిక అమలు కాకపోవడం
41 రైతుల ఆత్మహత్యల నివారణకు పరిష్కారం
42 భారత వ్యవసాయ రంగం భవిష్యత్ అభివృద్ధికి వ్యూహాలు, కార్యక్రమాలు

# రైతన్నల వెతలు

రైతులకు క్షణం తీరిక ఉండదు. ఒక పైసా ఆదాయమూ మిగలదు. అయినా ఆ పొలాన్నివదలరు. పంటపండించకుండా ఉండరు. తగ్గిన ఆదాయం వచ్చినా, రాకున్నాగాను ఎద్దులా 365 రోజులూ కష్టపడుతూనే ఉంటారు. ఇది ఒక రోజు, ఒక నెల, ఒక సంవత్సరానికే పరిమితం కాదు, తరతరాలుగా తాతముత్తాతల కాలం నుండి జరుగుతున్నతంతు. అయితే స్వాతంత్ర్యానికి ముందు వ్యవసాయంలో ఎంతో కొంత మిగిలేది. ఆ రోజులలో ఆదాయం ఉండేది కాబట్టే అప్పట్లో ఇళ్ళు నిర్మించుకోగలిగారు. రైతు కుటుంబాలలోని మహిళలు బంగారు నగలు కొనుక్కోగలిగే వారు. అయితే కాలం మారిపోయింది. కాలానికి అనుగుణంగా సామాజిక పరిస్థితులు మారిపోతున్నాయి. సమాజానికి వ్యవసాయరంగం ఎంత ముఖ్యమో అందరికీ తెలుసు అయినా మన పాలకులకు ఆరంగం పట్ల చిన్నచూపు పంటలకు పెట్టుబడులు పెరిగాయి. దానికి తగ్గట్టు ఆదాయం లేకపోగా పెట్టుబడి కూడ వెనక్కురావడం లేదు. అందుకే ఆ రంగానికి క్రమేపీ ఆదరణ తగ్గిపోతున్నది. వ్యవసాయం చేసే వారిని చిన్నచూపుచూస్తున్నారు. వ్యవసాయం చేసే యువకులను, రైతులను అలుసుగా చూస్తున్నారు. పాలకుల విధానాలే ఇందుకు కారణం.

దేశంలోని ఐదు లక్షల గ్రామాలలో యువకులను పెళ్లాడటానికి ఏ యువతి ముందుకురాని పరిస్థితి ఇప్పుడు సర్వత్రా ఏర్పడి ఉంది. ఒకప్పుడు యువకుని వెనక ఎంత భూమి ఉంది. అని అడిగేవారు. ఇప్పుడు ఏ ఉద్యోగం చేస్తున్నారు. ఎంత సంపాదిస్తున్నారు అని అడుగుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలిరోజులలో కలెక్టరు, తహసీల్దారు ఉద్యోగాలు వచ్చినా లెక్కచేయకపోగా వ్యవసాయమే ముద్దు అనే వారు ఇప్పుడు అటెండరు ఉద్యోగమయినా పర్వాలేదంటున్నారు. మరివ్యవసాయం ఎవరు చేయాలి? దేశ భవిష్యత్తు ఏమిటి? ఎవ్వరూ ఆలోచించడం లేదు.

అకాల వర్షాలు- కరువుకాటకాలతో ఒకవైపు రైతాంగం సతమతమవుతుంటే మరోవైపు పండించిన పంటలకు లాభసాటి దరలు లేక ఆర్థికంగా వ్యవసాయరంగం క్రమేణాచితికి పోతున్నది. దానికి తోడు రైతుబిడ్డలకుసరి అయిన జోడు కుదరక 30 నుంచి 40ఏళ్ళు వచ్చినా పెళ్ళిళ్లు కాక అతిపెద్ద సామాజిక సమస్యగా మారింది. అబ్బాయిలకు అమ్మాయిలు దొరకడమే కష్టం అయిపోయింది. రైతు కుటుంబాలు వ్యవసాయంలో గిట్టుబాటు కాక నగలు అమ్ముకొని, కుదువబెట్టుకుని ఆర్థికంగా చితికిపోయి ఎన్నడయినా వారి బంధువులు, స్నేహితుల పెళ్ళిళ్ళకు, శుభకార్యాలయాలకు వెళ్ళినా పదిమందిలో కలవలేనిపరిస్థితి. తగినన్ని నగలు, చీరలు లేవన్నకారణంగా వెనుక బెంచీలలో కూర్చుని మొక్కుబడిగా హాజరవుతుంటారు.

రైతుబంధువులు వ్యాపారులో, ఉద్యోగస్తులో అయితే ఈ రైతు తనను ఎక్కడ అప్పు అడుగుతాడోననీ, ఎప్పుడూ తన దుస్థితి గురించే చెబుతూ ఉంటాడని దూరంగా ఉ

ండిపోతున్నారు. సమాజంలో రైతు దాదాపు వెలికి గురవుతున్నారు.

16-17 ఏళ్ళవయసులో వ్యవసాయ పనులు చేపట్టే ప్రతిరైతు నిరంతరం అవే సమస్యలు, అదే అనిశ్చిత పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఏ రోజు చూసినా, ఏ వారం చూసినా, ఏ ఏడాది చూసినా ఇవే సమస్యలు. సమయానికి అప్పు పుడుతోందోలేదో కూడా అతనికి తెలియదు. ప్రభుత్వం సమయానికి సాగునీరు అందిస్తుందో లేదో, విద్యుత్ సరఫరా చేయగలుగుతుందో లేదో, విస్తరణాధికారి తన గ్రామానికి వస్తాడో లేదో కూడా తెలియదు. భగవంతుడు కూడా అదునుకు వర్షాలు కురిపిస్తాడో లేదో కూడా తెలియదు. (ఇటీవలి కాలంలో దేవుడు కూడా సంపన్నులతోనే కాలం గడుపుతున్నట్టున్నారు.

ఆరు నెలలు కష్టపడి పండించిన పంటను మార్కెట్‌కు తీసుకువెళితే కమిషన్ ఏజెంట్ నాణ్యత సరిగ్గా లేదని 10శాతం ఎందుకు కోతపెడతాడో, 10శాతం కమిషన్ రూపంలో ఎందుకు తీసుకుంటాడో కూడా అంతుపట్టదు. తనకు నికరమైన ఆదాయం ఎందుకు రావడం లేదో రైతుకు ఆశ్చర్యం కలుగుతోంది. ఏడాదికి 365 రోజులపాటు, రోజుకు 14 గంటలు పనిచేసినా తన జీవన పరిస్థితి ఎందుకు మెరుగు పడదో అర్థం కాదు. రాజకీయ నాయకులు, అధికారులు చేసే వాగ్దానాల వల్ల తన సమస్యలకు శాశ్వత పరిష్కారం ఎందుకు ఉండడం లేదో, తనకు ఆర్థిక భద్రత ఎందుకని ఉండడం లేదో, తాను ఎందుకు సుఖంగా ఉండలేకపోతున్నారో అంతుచిక్కదు.

దేశంలోని 125 మిలియన్ల రైతుల్లో ఒక్కశాతం కూడా తమ పిల్లలు వ్యవసాయం చేయాలని కోరు కోరు, ఏదో ఒక పని చేసుకోవడానికి పట్టణాలకో నగరాలకో పంపాలనే అనుకుంటారు.

ప్రభుత్వం అనుసరించే ప్రతికూల విధనాల వల్ల నియంత్రణ విధించే పద్ధతుల వల్ల, వ్యవస్థీకృత రంగం రైతులు దోపిడీ చేయడం వల్ల పరిస్థితి మెరుగు పడడం లేదని రైతుసంఘాల కార్యకర్తలు వివరిస్తే రైతు బిక్కు మొహం వేసుకుని చూస్తారు. విధానం అంటే ఏమిటో అతనికి అర్థమే కాదు. భారతప్రభుత్వంలో, రాష్ట్రాల ప్రభుత్వాలలో ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రుల పరిధిలో ఉండే రాజకీయ, పరిపాలనా విభాగాలు కమిటో కూడా రైతుకు అర్థం కాదు. పార్లమెంట్ నిధులు ఏమిటి, చట్టాలు అంటే ఏమిటి, వ్యవస్థీకృత రంగం అంటే ఏమిటి, మార్కెట్ ధోరణులు ఏమిటి, వినియోగదారుడు కోరుకునేది ఏమిటి, నాణ్యత, కాలుష్యం అంటే ఏమిటి, పర్యావరణ పరిరక్షణ అంటే ఏమిటి, పార్లమెంట్‌లో, టీవీలల్లో, పత్రికల్లో జరిగే చర్చలు ఏమిటి, వీటి వల్ల తనకేమిటి అని కూడా రైతుకు అర్థం కాదు, రైతు ఎంత అమాయకుడంటే భారతరాష్ట్రపతో, అమెరికా అధ్యక్షుడో వచ్చి తనను ఏమి అడిగినా తన సమస్యలు ఏకరువు పెడతాడు. పంటలు విత్తే సమయానికి విత్తనాలు దొరకడం లేదనీ, నీటి కొరత ఉన్నప్పుడు విద్యుత్ సరఫరా సరిగ్గా ఉండడం లేదని, తన పంటకు గిట్టుబాటు దర దొరకడం లేదని తన కష్టాల చిట్టా విప్పుతాడు.

అనిశ్చితంగా ఉన్న ప్రకృతి, పశువులు, ప్రభుత్వాల --- రైతు సతమతం అవుతుంటాడు.

అందుకే రైతు తన బాధ ఏమిటో చెప్పకుండా ఉండడానికే అలవాటు పడిపోయాడు. రైతు రాజకీయ నాయకులను, అధికారులను, వ్యాపారులను, రైతు నాయకులను, చివరకు భగవంతుడిని కూడా నమ్మాడు తాను స్థానిక రాజకీయ నాయకుని అండ ఉంటే ప్రభుత్వ సబ్సిడీలు అందుతాయనీ, సర్టిఫికేట్లు అందుతాయనీ, పాఠశాలల్లో తన పిల్లలకు సీటు వస్తుందని, పోలీస్ స్టేషన్‌లోనో, తహస్దీదారుతో ఏ సమస్య అయినా వస్తే ఉపయోగం ఉంటుందని అనుకుంటాడు. లంచం ఇవ్వనిదే ఏ అధికారి పని చేయదన్నది రైతు అనుభవం. తన దగ్గర డబ్బు లేకపోతే రాజకీయ సంబంధాలు ఉంటే మేలు కలుగుతుందని భావిస్తాడు. ఈ స్థానిక రాజకీయ నాయకుల అండన ఉంటే, వారు సమావేశాలకు హాజరు కమ్మనప్పుడల్లా హాజరైతే తనకు ప్రయోజనం ఉంటుందనుకుంటాడు.

అప్పుడు తనకు రవాణా, బిర్యానీ, మద్యం దొరుకుతుందనుకుంటాడు. అందువల్ల ఒక రోజు కూలీ పోయినా పట్టించుకోడు. పంచాయతీ, ఎంఎల్ఎ, పార్లమెంట్ ఎన్నికలు జరిగినప్పుడు ఏదో ఒక రాజకీయ నాయకుడితో తన కుటుంబంలోని ప్రతి ఓటుకు డబ్బిస్తారని రైతుకు అర్థం అవుతుంది. అతనికి అభ్యర్థి గుణగణాలతోకానీ, రాజకీయ పార్టీ విధానాలతోగానీ సంబంధంలేదు. వాస్తవానికి చాలా మంది రైతులు రాజకీయాలు, కులం ఆధారంగా పనిచేసే నాయకుల వారీగా చీలిపోయి ఉంటారు.

ఉద్యోగాలు, వ్యాపారాలు, వృత్తులలో ఉన్నా, కాంట్రాక్టులు చేసుకుంటున్న లేదా రాజకీయ నాయకులుగా మారిన తన తోటి గ్రామస్తులు, బంధువులు అత్యంత వేగంగా తమస్థితిని మెరుగు పరుచుకోగలిగారని సామాన్య రైతు కూడా గ్రహిస్తాడు. ఆ రైతు పట్టణాల్లోని అలాంటి వారి ఇళ్ళకు వెళ్ళినప్పుడు వీళ్ల ఇళ్ళల్లో గృహోపకరణాలు, వాహనాలు మొదలైన సదుపాయాలు ఉండడం గమనిస్తాడు. కొంతకాలం పోయిన తర్వాత వాళ్లందరూ ఇళ్లు కట్టుకున్నారనీ, వాహనాలు కొనుకున్నారనీ, వాళ్ల పిల్లల బాగా స్థిరపడ్డారనీ, పదవీ విరమణ తర్వాత సుఖంగా జీవితం గడుపుతున్నారని కూడా గ్రహిస్తాడు. తన ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత ఆ రైతు తన దుస్థితికి అందరినీ శపిస్తుంటాడు.

బి. ఈ భయంకర పరిస్థితి నుంచి బయటపడడానికి మనం ఏం చేయాలి? ప్రతిరైతూ ఈ ప్రపంచంలో తాను ఒంటరి వాడినని గుర్తించాలి. రాజకీయ నాయకులు, అధికారవర్గం లేదా వ్యాపారస్తులు తన సమస్యలను పరిష్కరిస్తారనుకోవడం మూర్ఖత్వం, బంధువుల నుంచి, మిత్రుల నుంచి, తన సామాజిక వర్గానికి చెందిన వారి నుంచి సహాయం అడగడం కూడా వ్యర్థం. మొట్టమొదట తన సమస్యలు ఏమిటో అర్థం చేసుకోవాలి. ఆ సమస్యలు ఎందుకు వచ్చాయి? ఆ సమస్యలను పరిష్కరించడానికి ఏ కార్యక్రమాలు ఉండాలి? వాటిని ఎలా అమలు చేయాలి అని ఆలోచించాలి.

# సరళీకరణ విధానాలు - పరిష్కారాలు

సరళీకరణ చర్చా పత్రాన్ని రైతులు అందరూసవివరంగా చర్చించాలని సిఐఎఫ్ఎ కోరుతుంది. ప్రస్తుతం ఉన్న నియంత్రణలు, కంట్రోళ్లు ఏమిటో అర్థం చేసుకోవాలి. లేవీ, విడుదల యంత్రాంగం, ఎగుమతిపై ఆంక్షలు, చెరకు ధర నిర్ణయించడం మొదలైన వాటిని అవగాహన చేసుకోవాలి. సరళీకరణ విధానాల వల్ల ప్రయోజనం ఉంటుందా? ఉంటే వీటిని ఎలా అమలు చేయించుకోవాలో ఆలోచించాలి. స్వేచ్ఛ విపణి అంటే ఏమిటి? అంతర్జాతీయ మార్కెట్‌తో మన సంబంధం ఏమిటి? భారత చెరకు రైతుకు అంతర్జాతీయ ధరలతో ఉన్న నాబంధం ఏమిటి? చెరకు పండించే వీరు, చక్కెర పరిశ్రమల వారు ఒక అవగాహనకు వస్తే మేలు కలిగే పరిస్థితి ఉంటుందా? దాని వల్ల ఉత్పత్తి పెంచుకోవడాఇకి, మెరుగైన ధర సంపాదించడానికి వీలు ఉంటుందా? రాజకీయనాయకుల (ప్రభుత్వాల) ప్రమేయం లేకుండా చక్కెర పరిశ్రమ వారితో కలిసి ధర పంచుకోవడానికి రైతులు సిద్ధంగా ఉన్నారా?

2. చక్కెర రంగం సరళీకరణ మీద సిఐఎఫ్ఎ చర్చ ఎందుకు ప్రారంభిస్తోంది?

దేశంలోని రైతులందరికీ చెరకు పంట గురించి తెలుసు. చక్కెర పరిశ్రమ రైతులకు కావాల్సిన సరంజామా అందజేయడంతో పాటు చెరకు కొంటుంది. చెరకు ధరను భారతప్రభుత్వం (ఎఫ్ఆర్‌సి), రాష్ట్ర ప్రభుత్వాలు (ఎస్ఎసి) నిర్ణయిస్తాయి. గత 30 సంవత్సరాలుగా చెరకు రైతులకు లాభసాటి దర అందడంలేదు. డబ్బు సమయానికి అందడం లేదు. ఉత్పత్తి వ్యయం కూడా పెరిగిపోయింది. సిఫా ఈ అంశాలన్నింటినీ 2006 నుంచి విశ్లేషించి అవగాహన పత్రాన్ని తయారు చేసి చర్చిస్తోంది(వివరాలు బ్రోచర్‌లో ఉన్నాయి)

చక్కెర రంగంపై నియంత్రణను తొలగించే అంశాన్ని అధ్యయనం చేయడానికి ఏర్పాటు చేసి డా॥సి.రంగరాజన్ కమిటీకి 10.05.2012న సిఐఎఫ్ఎ ఒక విజ్ఞాపన పత్రం అందజేసింది.

భారత ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి సిఐఎఫ్ఎ ఈ క్రింది కార్యక్రమాలు చేపడుతుంది.

3. 2012 మే నుంచి నవంబర్ వరకు సహకార, ప్రైవేట్ చక్కెర ఫ్యాక్టరీలతో కలిసి సిఐఎఫ్ఎ (చెరకు రైతుల సంఘాలు) కార్యకలాపాలు

**మే-జూన్**

సరళీకరణపై చెరకు రైతుల నాయకులకు అవగాహన కల్పించడం.

ఫ్యాక్టలీ వారీ మహాసభలు (300-500)

- తీర్మానాలు ఆమోదించడం

- మహాసభలకు మీ ఎంఎల్ఎలను, ఎంపీలను ఆహ్వానించడం
- మండల/ఫ్యాక్టరీ/జిల్లా స్థాయిలో కమిటీ ఏర్పాటు
- మీడియాలో విస్తృత ప్రచారం

**జూలై - ఆగస్టు**

- ముఖ్యమంత్రిని, చక్కెర శాఖమంత్రిని, అధికారులను కలుసుకోవడానికి ప్రతినిధి వర్గాలకు నాయకత్వం వహించడం
- ఎంపీలను, ఎంఎల్ఎలను ముఖ్యమంత్రి దగ్గరకు తీసుకెళ్లడం.
- సరళీకరణను సమర్థించాలని రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేయడానికి విజ్ఞాపన సమర్పించడం
- ఇతర రాజకీయ పార్టీల నాయకులను కలిసి వారి మద్దతు కోరడం
- రాష్ట్ర స్థాయిలో పత్రికా సమావేశం నిర్వహించడం
- రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీ ఏర్పాటు చేయడం

**సెప్టెంబర్ 2012 :**

ప్రధాని, వాణిజ్య, వ్యవసాయ, ఆర్థికశాఖ మంత్రులు, సోనియాగాంధీని, రాహుల్‌గాంధీని, సుష్మాస్వరాజ్‌ను ఇతరులను కలుసుకోవడానికి ఢిల్లీ వెళ్లడం

- మీ ఎంపీలను, రాష్ట్ర మంత్రులను ఢిల్లీకి తీసుకెళ్లడం
- ఇతర రాజకీయ పార్టీల నాయకులను కలుసుకుని వారి మద్దతు కోరడం

**అక్టోబర్ 2012 :**

2 : గాంధీ జయంతి - చెరకు రైతుల విమోచన దినోత్సవం
అక్టోబర్ 2012 : ఢిల్లీలో మహాసభ - జాతీయ చెరకు రైతుల సమీక్ష
పి.చెంగల్‌రెడ్డి, సెక్రటరీ జనరల్, సిఐఎఫ్ఎ
తేది :19.05.2012

**మే 2012 :**

10న డా.సి.రంగరాజన్ కమిటీకి సమర్పించి విజ్ఞాపన పత్రం
డాII సి. రంగరాజన్, ఇతర చక్కెర రంగం
చక్కెర రంగంపై నియంత్రణ తొలగింపు కమిటీ ఇతర సభ్యులు,
ప్రధానమంత్రి, ఆర్థిక సలహామండలి,
'ఇ' హాల్, విజ్ఞాన్‌భవన్, మౌలానా ఆజీద్‌రోడ్
న్యూఢిల్లీ - 110 011

*గౌరవనీయులైన పెద్దలకు,*

**చెరకు రైతుల విమోచన దినంగా భావిస్తూ 2012 అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున చక్కెర రంగం సరళీకరణను ప్రకటించాలని సిఐఎఫ్ఎ గౌరవనీయులైన ప్రధానమంత్రి డా॥మన్‌మోహన్ సింగ్‌కు విజ్ఞప్తి చేస్తోంది.**

సరళీకరించక పోడం, భారత ప్రభుత్వం, రాష్ట్రాల ప్రభుత్వాలు చక్కెర రంగంపై కంట్రోళ్లు, నియంత్రణలు విధించడం వల్ల ఈ రంగం అభివృద్ధి కుంటుపడింది.

చెరకు ఉత్పాదకత పెంచడానికి సాంకేతిక పురోభివృద్ధి, విద్యుదుత్పాదన కోసం ఎర్నాల్‌ను వెలికితీయడా, ఉత్పత్తి చేయడం వల్ల చెరకు రైతులకు, పరిశ్రమకు, ఎఫ్‌డిఐతో సహా పెట్టుబడి పెట్టేవారికి చెరకు రంగం అత్యంత లాభసాటిగా మారింది. దీనికి తోడు ఈ రంగం ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది. విదేశీమారక ద్రవ్యం మొదలైన వాటిని ఖర్చు కాకుండా చూస్తుంది.

1. చక్కెర రంగాన్ని నిత్యావసర సరుకుల చట్టం పరిధి నుంచి, లెవీ చక్కెర చెల్లించాల్సిన బాధ్యత నుంచి, చక్కెర ఎగుమతులపై ఆంక్షల పరిధి నుంచి, గుత్తా సంస్థతల కంట్రోళ్ల పరిధి నుంచి తొలగించాలని సిఐఎఫ్ఎ కమిటీని అభ్యర్థిస్తోంది (సవివరమైన నోట్‌జయ చేయనైంది)

**2.చక్కెర రైతుల, పరిశ్రమ మధ్య వివాదాల పరిష్కార వ్యవస్థ ఏర్పాటు చేయాలి.**

భారతప్రభుత్వం చక్కెర రంగాన్ని సరళీకరించిన తర్వాత చక్కెర రైతుల, పరిశ్రమ మధ్య వివాదాల పరిష్కారానికి ఓ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ఈ వ్యవస్థను జిల్లా, రాష్ట్రాలు, జాతీయ స్థాయిలో ఏర్పాటు చేసి చెరకు రైతులకు, చక్కెర ఫ్యాక్టరీలకు మధ్య తలెత్తే వివాదాలను పరిష్కరించడానికి మధ్యవర్తిగా ఉండాలి (ట్రిబ్యునళ్ల తరహాలో)

**3. ధరను పంచుకోవడానికి సిఐఎఫ్ఎ ఈ సూత్రాన్ని ప్రతిపాదిస్తోంది :**

ఎ. చెరకు పండించే ఖర్చులను పరిగణనలోకి తీసుకుని, దేశవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో కనీసం 70% రెవెన్యూలో వాటాకు అధికారం ఉండే రీతిలో చెరకు రైతులు, చక్కెర ఫ్యాక్టరీలు ధరను పంచుకునే మాత్రాన్ని రూపొందించాలి. ధర అంటే చక్కెర, ఎథెనాల్, విద్యుత్‌తో పాటు ఇతర అనుబంధ ఉత్పత్తుల అమ్మకం ధర.

బి. చెరకు రైతుల దగ్గర్నుంచి సమయానికి చెరకు తీసుకోవడం, తీసుకున్న చెరకుకు డబ్బు చెల్లించడానికి అనువుగా చక్కెర మిల్లుల వారికోసం నిర్దిష్టమైన సరవణ ఉండాలి.

**4. ప్రైవేట్ చక్కెర కర్మాగారాలు– చెరకు రైతులకు మధ్య సరఫరా అవగాహన ఒప్పందం.**

ఎ. ప్రతిప్రైవేట్ చక్కెర కర్మాగారంలోని పరిధిలో చెరకు రైతులు మూడేళ్లపాటు సరఫరాదారులుగా ఒక ఒప్పందం కుదుర్చుకుంటారు. కనీస, గరిష్ఠ సరఫరాపై అవగాహనకు రావచ్చు.

బి. చెరకు రైతులు మూడేళ్ల కాలానికి ఎన్నికల ద్వారా ఒక సంఘాన్ని కమిటీని ఏర్పాటు చేసుకోవాలి.

సి. ఈ కమిటీని కర్మాగారం యాజమాన్యం గుర్తించాలి. మధ్యవర్తిత్వం కోసం/సంప్రదింపుల కోసం ప్రభుత్వం ఈ కమిటీని గుర్తించాలి.

డి. చెరకు రైతులకు పెట్టుబడులు, రసాయనీ ఎరువులు, విస్తరణ సేవలు, యాంత్రీకరణ లాంటివి సమకూర్చడం కర్మాగారం బాధ్యత కావాలి.

ఇ. ప్రతి ప్రైవేట్ చక్కెర కర్మాగారం తమకు చెరకు సరఫరాచేసే చెరకు రైతుల/కుటుంబాలకు బీమా, ఆరోగ్య సదుపాయాలు, విద్య అందించే అంశాన్ని కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యతగా పరిగణించాలి.

**5. చక్కెర ఎస్ఇజడ్ల ఏర్పాటుకు ప్రోత్సాహం.**

అంతర్జాతీయ స్థాయిలో శుద్ధిచేసిన చక్కెర ఎథనాల్ ఉత్పత్తి చేయడానికి అనువుగా చక్కెర ఎస్ఇజడ్లను ఏర్పాటు చేసే అంశాన్ని భారత ప్రభుత్వం పరిశీలించాలని అభ్యర్థిస్తున్నాం. దీనివల్ల ఎఫ్డిఐకి, ఆధునికయంత్ర పరికరాలు, సాంకేతికత సమకూలే అవకాశం ఉంటుంది. దీనివల్ల రైతులకు నికర ఆదాయం కారణంగా దీర్ఘకాలిక కాంట్రాక్టు సేద్యం చేయడం వీలుటుంది.

**6. వెనుకబడిన రాష్ట్రాలలో చక్కెర రంగం అభివృద్ధి.**

వెనుకబడిన రాష్ట్రాలైన బీహార్, చత్తీస్గఢ్, ఒరిస్సా, అస్సాం, మధ్యప్రదేష్లో చక్కెర సముదాయాలు ఏర్పాటు చేసే అవకాశం విస్తారంగా ఉంది. ఈ రాష్ట్రాలలో విస్తారమైన ప్రాంతాలలో సాగునీటి సదుపాయం, విద్యుత్ సరఫరాకు అవకాశం ఉంది. ఈ భూములు చెరకు సాగుకు అనువైనవి అయినందువల్ల రైతులు చెరకు సేద్యానికి మొగ్గు చూపవచ్చు. భారత ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాలలో చక్కెర సముదాయాల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు ఇవ్వాలి.

**7. వ్యవసాయరంగంలో అధిక (ప్రైవేట్/ఎఫ్డిఐ) పెట్టుబడులు :**

ఎఫ్డిఐతోను ప్రైవేటు పెట్టుబడులను చక్కెర రంగం ఆకర్షించగలుగుతుంది. వ్యవసాయ పరిశోధన, చక్కెర కర్మాగారాలు, చక్కెరశుద్ధి, ఎథనాల్/స్పిలిట్, విద్యుదుత్పత్తి, సేంద్రీయ ఉత్పత్తులు, ఇతర అనేక ఉత్పత్తుల రూపంలో పెట్టుబడులకు అవకాశం ఉంది. పైన పేర్కొన్న వివిధ ఉత్పత్తుల ద్వారా ప్రభుత్వానికి రెవెన్యూ సమకూరుతుంది.

**8. వ్యవసాయ సరళీకరణకు సిఐఎఫ్ఎ డిమాండ్.**

ప్రభుత్వం, ప్రైవేట్, ఎఫ్డిఐ పెట్టుబడులు తగినంతగా లేనందు వల్ల వ్యవసాయ రంగం అభివృద్ధి మందకొడిగా ఉంది. రైతులు ఉత్పతమ సాంకేతిక పరిజ్ఞానం సమకూర్చుకోవడానికి అనుమతించడంలేదు. కంట్రోళ్లు, ఆంక్షల వల్ల ఈ రంగం అభివృద్ధికి విఘాతం కలుగుతోంది. అందువల్ల చిల్లర వ్యాపారంలో ఎఫ్డిఐతో సహ వ్యవసాయ

పరిశోధన, నీటిపారుదల, విద్యుదుత్పాదన కోసం వ్యవసాయ రంగంలో భారతప్రభుత్వం సరళీకృత విధానాలను అనుసరించడం చాలా ముఖ్యమైంది.

| | | |
|---|---|---|
| భవదీయులు | రఘునాథ్ ఆర్. పాటిల్ | కె. ప్రభాకరరెడ్డి |
| (సత్నంనింగ్ బెహ్రు) | (మహారాష్ట్ర) | (ఆంధ్రప్రదేశ్) |
| అధ్యక్షుడు | | |
| కె. వి. రాజ్‌కుమార్ | జి. అజీతన్ | కె. శాంతాకుమార్ |
| (తమిళనాడు) | (తమిళనాడు) | (కర్నాటక) |
| అజయ్‌సింగ్‌త్యాగి | పి. చెంగల్‌రెడ్డి | |
| (ఉత్తరాఖండ్) | (సెక్రటరీ జనరల్) | |

**5. భారత చెరకు రైతుల ముందున్న సవాళ్లు :**

రైతు జీవితం గానుగెద్దు లాంటిది. గానుగెద్దుకు తిండి దొరుకుతుంది కాని పురోగతి ఉండదు. భార్య మెడలోని బంగారం అమ్ముకొని, రుణభారం లేని రైతు దేశంలో ఒక్కడు కూడా లేడు. మన గ్రామంలో ఉంటే ఛోటా రాజకీయ నాయకుడు మంత్రి అయిపోవడం చూస్తున్నాం. ఒక టీ కొట్టు యజమాని 5 స్టార్ హోటల్ యజమాని కావడం చూస్తున్నాం. గుమస్తా కలెక్టర్ అయిపోతున్నాడు.

ఏమైతేనేం దేశంలోని అన్ని ప్రాంతాలలో రైతులం మాత్రం అలాగే ఉండిపోవడమే కాక తీవ్రమైన ఆర్థిక, సామాజిక, సమస్యల్లో కూరుకుపోతున్నాం. రైతులను 'అన్నదాతలు' అంటారు. కాని ఇప్పుడు రైతులు బిచ్చగాళ్లలా మారారు. ఇప్పుడు మనం ప్రభుత్వాన్నే కాక అందరినీ సమయం కోసం అర్థిస్తున్నాం. ఈ దారుణ పరిస్థితి ఎలా వచ్చింది? రైతులమైన మనం కష్టపడి పనిచేయకపోవడం వల్లా? లేక రాజ్యాంగ వ్యవస్థలైన పార్లమెంట్, కార్యనిర్వాహక వర్గం, మీడియా మనల్ని ఖాతరు చేయనందువల్లా?

ప్రస్తుతం ప్రతిరైతు రసాయనిక ఎరువులు, నాణ్యమైన విత్తనాలు, క్రిమిసంహారక మందులు సంపాదించడానికి సమస్యలు ఎదుర్కొంటూ ఉంటాడు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎ) వల్ల వ్యవసాయ కార్మికులు దొరకడం కష్టం అయిపోయిది. విద్యుత్ సరఫరా చాలా అస్తవ్యస్తంగా ఉంది. చాలా చోట్ల రోజుకు అయిదుగంటలే విద్యుత్ సరఫరా అవుతుంది. అదీ అర్థరాత్రిపూట సరఫరా అవుతుంది. భూసార పరీక్ష చాలా అరుదుగా జరుగుతుంది. సూక్ష్మపోషకాల లోపం గురించి రైతుకు తెలియదు. చిప్ బడ్ నర్సరీల ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం దేశంలో ఉంది కాని రైతులకు అందుబాటులో లేదు. చెరకు నాటే యంత్రాలు, చెరకు నరికే యంత్రాలు ఉన్నాయి కానీ రైతులు అందుబాటులో లేవు. మనకు లాభసాటి ధర రావడం చాలా అరుదు.

**6. ప్రస్తుత వ్యవస్థలో చెరకు రంగం ఎదుర్కొంటున్న సమస్యలు :**

చెరకు ధర నిర్ణయించేటప్పుడు ఎఫ్ఆర్పి, ఎస్ఎపి నిరంతరం పెరుగుతున్న ఉత్పత్తి వ్యయాన్ని (కూలీలు, రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందులు, విత్తనాలు మొదలైనవి) పరిగణలోకి తీసుకోవు. లెవీ, విడుదల, ఎగుమతులు, ఎథ్నాల్ ధర విషయంలో భారత ప్రభుత్వ విధానాలు చక్కెర రంగం అభివృద్ధికి అడ్డంకిగా ఉన్నాయి. చెరకు పండించే ప్రాంతాలలో, మొలాసిస్ ధర నిర్ణయించడంలో ప్రభుత్వ నియంత్రణలో ఉత్పత్తి, ధర, లాభసాటి వ్యవహారంపై సమస్యలవలయానికి దారితీస్తున్నాయి. ప్రస్తుత విధానాలు, తక్కువ పెట్టుబడులకు, ఉత్పాదకతలో తేడాలకు, చెరకు రైతులకు, చక్కెర పరిశ్రమకు మధ్యవైరుధ్యాలకు దారితీశాయి.

1940లలో బ్రిటిష్ వారు చక్కెరను నిత్యావసర సరుకుగా వర్గీకరించారు. ప్రస్తుతం సగటు భారతీయుడు ఎక్కువపాలు, మాంసం, గుడ్లు, కూరగాయాలు వినియోగిస్తున్నారు తప్ప రెండు చెంచాల చక్కెర ఉపయోగించలేక పోతున్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో చక్కెరపై ప్రభుత్వ నియంత్రణ పూర్తిగా అసంబద్ధమైంది. ఇతర ఆంక్షలు (బ్రోచర్లో వివరించినవి) కూడా ముఖ్యమైనవే.

**7. భారత చెరకు రైతులను సంఘటితం చేయడంలో సిఐఎఫ్ఎ :**

వివిధ రాష్ట్రాల చెరకు రైతుల సంఘాల, సరుకుల రంగాలతో కూడిన కేంద్ర జాతీయ సంస్థ సిఐఎఫ్ఎ, సిఐఎఫ్ఎ రైతులను వస్తు బృందాలుగా అనుసంధానంచేసింది. వ్యూహాలు, కార్యక్రమాలతో స్థాయి పత్రాన్ని రూపొందించింది.

2006లో ఢిల్లీలో సిఐఎఫ్ఎ జాతీయ రైతులను మహాసభ నిర్వహించింది. చక్కెరరంగం సమస్యలను చర్చించడానికి వందమంది చెరకు రైతులు సనత్మెహత అధ్యక్షతన సమావేశమై ఉన్న పరిస్థితిపై ఒక పత్రాన్ని రూపొందించారు.

ఈ పత్రంలో చక్కెర రంగంలో సమస్యలను, ఘర్షణలను గుర్తించడంతో పాటు వాటికి పరిష్కార మార్గాలు కూడా చూపించారు. 2011 తర్వాత తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, పుదుచ్చేరి, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్లో సిఐఎఫ్ఎ రైతుల సమావేశాలు ఏర్పాటు చేసి చెరకు రంగంపై నియంత్రణల తొలగింపు, చక్కెర రంగాన్ని సరళీకరించడంపై రైతుల అభిప్రాయాలు సమీకరించింది.

ఎగుమతులు, నిర్బంధం ఏవీ, విడుదల యంత్రాంగం, ఎథనాల్ ధర నిర్ణయంపై చెరకు రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. చెరకు పండించే ప్రాంతంపై, మొలాసిస్పై, విద్యుత్ ధర నిర్ణయించడమై ప్రభుత్వ నియంత్రణలపై కూడా అవగాహన కల్పించడం జరిగింది.

భారతప్రభుత్వం ప్రకటించిన సరసమైన, గిట్టుబాటుధరలు (ఎఫ్ఆర్పి), రాష్ట్రాలు సూచించే ధర (ఎస్ఎపి) పద్ధతులలో ఉన్న అనుకూల అంశాలపై ఈ మహాసభల్లో చర్చించడం జరిగింది. ప్రభుత్వాలు వైరుధ్యంతో కూడిన విధానాలను అనుసరించడం వల్ల అనేక

చక్కెర కర్మాగారాల్లో చెరకు పండించే, చక్కెర కర్మాగారాల యాజమాన్యాలకు మధ్య ఘర్షణలు తలెత్తుతాయని గ్రహించడం జరిగింది. విస్తరణ సేవలు, రైతులకు పెట్టుబడి ఆశించిన స్థాయిలో లేవని కూడా గ్రహించడం జరిగింది. ఉత్పాదకత, విస్తరణ సేవల్లో దేశవ్యాప్తంగా అనేక వ్యత్యాసాలు ఉన్నాయి.

**8. చెరకు రైతులు- రాజకీయ నాయకులు- అధికారవర్గం-పరిశ్రమ**

తమకు శ్రేయోభిలాషులు ఎవరు, దీర్ఘకాలిక ప్రాతిపదికపై తాము ఎవరితో కలిసి పనిచేయాలన్న సమస్య చెరకు రైతులకు ఎదురవుతోంది.

ప్రతి అయిదేళ్లకు ఒకసారి రాజకీయ నాయకులు ఓట్లు అడగడానికి రైతుల దగ్గరకు వస్తారు. ఎన్నికైన అభ్యర్థులకు (ఎంఎల్ఎ లేదా ఎంపి) చట్టాలు తయారు చేయాల్సిన, వాటిని పరిశీలించాల్సిన మదింపు వేయాల్సిన బాధ్యత ఉంది. వారు పార్లమెంటు/ శాసనసభలో 100రోజులు గడపాల్సి ఉంటుంది. మరో 50 రోజులపాటు వారు కమిటీ సమావేశాల్లో పాల్గొంటారు. వారు రోజు వారీ పద్ధతిలో ఎక్కువ మంది రైతులతో నాబంధాలు పెట్టుకోవడం కష్టం.

ప్రభుత్వ అధికారులు, కలెక్టర్, వ్యవసాయ, పశువైద్య, నీటిపారుదల, విద్యుత్‌శాఖల అధికారులు ఏడాదిలో 180 రోజులు మాత్రమే పనిచేస్తారు. వారు జిల్లా/మండల, ఇతర స్థాయిల సమావేశంలో 60రోజులపాటు పాల్గొనాల్సి ఉంటుంది.

వారు రైతులతో, ముఖ్యంగా వ్యవసాయ కార్యకలాపాలు కొనసాగే సమయంలో రైతులతో గడిపే సమయం చాలా తక్కువ ఈ కారణంగానే 95% మంది రైతులు ఎన్నడూ వ్యవసాయ వస్తరణాధికారిని కలుసుకొనేలేదు.

రైతుల జీవితంలో ప్రధానమైన వారు వ్యాపారులు (విత్తనాలు, ఎరువులు, క్రిమిసింహారక మందులు) వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ పరిశ్రమలు (చక్కెర కర్మాగారం, పాలశీతలీకరణ కేంద్రం, జనపనార, బియ్యం మిల్లులు, పప్పుల మిల్లులు) కూడా వారి జీవితంలో ప్రధానమైతే, వారు అప్పుడప్పుడు రైతులకు నగదు కూడా అందజేస్తారు. వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ పరిశ్రమ వారికి రుణాలు, సాంకేతిక సేవలు అందజేస్తుంది. ఆ పరిశ్రమ దగ్గర వారి దగ్గరనుంచి ఉత్పత్తులను సేకరిస్తుంది. గ్రామాల్లో వ్యాపారులకు, పరిశ్రమకు మధ్య జీవితాంతం సంబంధం ఉంటుంది.

**9. చెరకు రైతులు, చక్కెర పరిశ్రమ మధ్య సయోధ్యలో ప్రయోజనాలు**

చక్కెర రంగంలో చెరకు రైతులకు, చక్కెర పరిశ్రమకు మధ్య దీర్ఘకాలిక భాగస్వామ్యం అవసరం చాలా ఉంది. ఈ సయోధ్యవల్ల ఉభయులకు లాభం కలుగుతుంది. ఈ సామరస్యం ఉన్న కర్మాగారాలలో ఉత్పాదకత, దిగుబడి, విస్తరణ సేవలు, డబ్బు చెల్లింపులు కచ్చితంగా జరుగుతున్నాయి. సమర్థవంతమైన పరిశ్రమ రైతులు అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానం అందించడానికి కృషి చేస్తుంది. ఉదాహరణకు ఆ పత్రికకు చిప్ బడ్ నర్సరీలు

ఏర్పాటు చేసింది. దీని వల్ల నాటడంలో ఒక నెల ఖర్చు కలిసి వస్తుంది. 100శాతం మొక్కలు బతుకుతాయి. అలాగే ఆపరిశ్రమ జలపరిరక్షణకు, బిందు సేద్యానికి ప్రయత్నిస్తుంది. దీనివల్ల ఉత్పాదకత, దిగుబడి మెరుగుపడతాయి.

పరిశ్రమ యాంత్రీకరణను ప్రవేశ పెట్టడం వల్ల శ్రమ తగ్గుతుంది. కూలీల మీద ఆధారపడాల్సిన పని ఉండు. సమయానికి పనులు జరుగుతాయి. రైతులకు లాభసాటిగా ఉంటుంది.

వినియోగదారుల అవసరాలు, పరిశ్రమల (ఔషధ తయారీ శీతల పానీయాలు, ఐస్క్రీంలు మొదలైనవి) ప్రాధాన్యతలకు అనువైన నాణ్యత ప్రమాణాలు ఏమిటో పరిశ్రమ తెలుసుకోవడానికి అవకాశం ఉంటుంది. అదనపు విలువ చేకూర్చే మార్గాలను పరిశ్రమ నిరంతరం అన్వేషిస్తుంది. సహ ఉత్పత్తి, ఎథనాల్ ఉత్పత్తి, జీవ రసాయనీ, ఎరువుల ఉ త్పత్తిని సాధించడానికి గత పదేళ్లలో ఇలాంటి కృషి జరిగింది.

ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలలో సగటు ఉత్పాదకత 60 పన్నులు ఉంది. దీనిని 90 టన్నులకు పెంచవచ్చు. మహారాష్ట్ర, తమిళనాడు, గుజరాత్, కర్నాటకలో ఉత్పాదకత ప్రస్తుతం 80 టన్నులు ఉంది. దానిని 100 టన్నులకు పెంచవచ్చు. బ్రెజిల్‌లో హెక్టార్‌కు 130 టన్నుల ఉత్పాదకత ఉంటె. అత్యధకం, భవిష్యత్తులో పరిశోధనలవల్ల పంటను, దిగుబడిని మరింత పెంచవచ్చు.

దురదృష్టవశాత్తు ప్రభుత్వ నియంత్రణలు, ఆంక్షలు, గుత్తాదిపత్యం వల్ల ఉద్రిక్తతలు, ఘర్షణలో పెరుగుతున్నాయి.

చక్కెర రంగాన్ని సరళీకరణ వల్ల ఈ ఘర్షణలు పరిష్కారం అయి ఈ రంగంతో సంబంధం ఉన్న అన్ని పక్షాలు ఆరోగ్యకరమైన అభివృద్ధి సాధిస్తాయని మా విశ్వాసం.

## 10. చెరకు రైతుల, చక్కెర పరిశ్రమ మధ్య సామరస్యానికి సిఐఎఫ్ఎ కృషి

2006లో సిఐఎఫ్ఎ ఢిల్లీలో ఏర్పాటు చేసిన జాతీయ రైతు మహాసభలో దేశవ్యాప్తంగా 100 మంది చక్కెర రైతుల నాయకులు పాల్గొని జాతీయ చెరకు మండలిని ఏర్పాటు చేసి చక్కెర రంగం ప్రస్తుత స్థితిపై పత్రం రూపొందించింది. భారతప్రభుత్వం, రాష్ట్రాల ప్రభుత్వాలు పొంతన లేని విధానాలను అనుసరించినందువల్ల ఏర్పడిన సమస్యల వలయాన్ని ఈ పత్రంలో విశ్లేషించారు. ఉత్పాదకత, దిగుబడి, పరిశ్రమ అందించే సదుపాయాల్లో తీవ్రమైన వ్యత్యాసాలు ఉన్నట్లు ఈ మహాసభ తేల్చింది.

2007 నుంచి 2011 మధ్య సిఐఎఫ్ఎ దేశంలోని అన్ని రాష్ట్రాలలో చెరకు రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారి సమస్యలను చర్చించి తగిన పరిష్కార మార్గాల కోసం వారి అభిప్రాయాలను కూడా సేకరించింది.

చక్కెర రంగంపై నియంత్రణకు, ఆంక్షలను అన్నింటినీ తొలగించాలని అత్యధిక సంఖ్యాక చెరకు రైతులు అభిప్రాయపడ్డారు. చెరకు రైతులు, చక్కెర పరిశ్రమ మరింత సామరస్యంతో

పనిచేయాలని కూడా వారు సూచించారు. చెరకు రైతులు, పరిశ్రమ మధ్య అవగాహన ఉంటే సమగ్ర అనుసంధానాలు ఏర్పాటు చేయడానికి వీలవుతుంది. పరస్పరం ప్రయోజనకరమైన అంశాలలో చెరకు రైతులు, చక్కెర పరిశ్రమ కలిసి పనిచేయాలని కూడా అంగీకరించారు.

సరళీకరణ (నియంత్రణలు, ఆంక్షల తొలగింపు) కోసం ప్రయత్నం కొనసాగించాలని, ప్రచారం చేయాలని కూడా నిర్ణయించారు. చెరకు రైతులు చక్కెర పరిశ్రమ నుంచి రాబడిలో వాటా గురించి అడగాలని కూడా నిర్ణయించారు.

**11. చక్కెర పరిశ్రమ కార్పొరేషన్ సామాజిక బాధ్యతకు అవకాశం :**

ఇంజనీరింగ్ కళాశాలలో, పాలిటెక్నిక్‌లు, బాలికల హాస్టళ్ళు ఏర్పాటు చేయడం ద్వారా ఆదర్శ చక్కెర పరిశ్రమలు దేశంలో ఇప్పటికీ కార్పొరేట్ సామాజిక బాధ్యతలు నిర్వర్తిస్తున్నాయి. ఆ పరిశ్రమలు అద్భుతమైన ఆస్పత్రులు, వైద్య, నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేశారు. రైతుల కుటుంబాలకు పాడిపశువులు, కోళ్లు తదితర సదుపాయాలు కల్పించి జీవనాధారం కూడా కల్పిస్తున్నాయి. సరళీకరణ తర్వాత చక్కెర పరిశ్రమలు మరిన్ని ఎస్‌సిఆర్ కార్యకలాపాలను నిర్వర్తించే అవకాశం ఉంది.

**12 భవిష్యత్ చక్కెర సాంకేతికతలు**

నేరుగా చెరకు రసం నుంచి ఎథనాల్ ఉత్పత్తి, భారీ విద్యుదుత్పత్తి అవకాశాలు భవిష్యత్తులో చక్కెర రంగానికి విశేషమైన ప్రయోజనంగా ఉంటుంది. ఈ విద్యుత్పత్తిని సరఫరాలో నష్టాలకు అవకాశం లేకుండా స్థానిక ఉపయోగించుకోవచ్చు. చెరకు పిప్పిని కాగితం, రేమాన్ పరిశ్రమలు కూడా వినియోగించుకోవచ్చు.

అంతర్జాతీయ సవాళ్లను పోటీతత్వంతో ఎదుర్కొని అవకాశాలను వినియోగించుకోవడానికి చెరకు రైతులు, చక్కెర పరిశ్రమ మధ్య భాగస్వామ్యం అత్యవసరం అన్న విషయాన్ని అర్థం చేసుకోవాలి.

**13.డా॥సి.రంగరాజన్ కమిటీ :**

చక్కెర రంగాన్ని నియంత్రణల నుంచి తొలగించే అంశాన్ని పరిశీలించడం కోసం డా॥మన్‌మోహన్‌సింగ్, డా॥సి.రంగరాజన్ నాయకత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ సిఐఎఫ్‌ఎను ఆహ్వానించింది. 10.5.2012న కమిటీకి ఒక విజ్ఞాపన పత్రం సమర్పించాం (వివరాలు బ్రోచర్‌లో)

**14. చక్కెర సముదాయాల అభివృద్ధికి భవిష్యత్ అవకాశాలు :**

సిఐఎఫ్ఎ చెరకుకు 'కల్పవృక్షం' అన్న పేరు పెట్టింది. ఈ పరిశ్రమ భవిష్యత్తులో ప్రధానమైన వ్యవసాయ ప్రాసెసింగ్ పరిశ్రమగా మారుతుంది. ఇది కేవలం గ్రామీణ ప్రాంతాల స్థితిగతులను మార్చడమే కాకుండా భారత వ్యవసాయ ఆర్థిక వ్యవస్థనే సమూలంగా మార్చి వేస్తుంది. చక్కెర సాంకేతిక పరిజ్ఞానం వల్ల చెరకులో ఉండే జీవపదార్థబరువు

పెంచడానికి అవకాశం కలిగిస్తుంది. దీనిని వాడుకుని బీహార్‌లోని మధునని, ఒరిస్సాలోని దిస్పూర్, ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్, చత్తీస్‌గఢ్‌లోని దన్వేరా, మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్, రేవీవంటి మారు ప్రాంతాలలో చెరకు పిప్పినుంచి 200–300 మెగా వాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేయవచ్చు. ఈప్రాంతాలలో రోజుకు 100 టన్నుల న్యూస్‌ప్రింట్/ రేయాన్ ఉత్పత్తి చేయగల కర్మాగారాలను ఏర్పాటు చేయవచ్చు. ఆటోలు, ద్విచక్రవాహనాలు, త్రిచక్రవాహనాలు, లారీల్లో వాడే ఇంధనంలో 80శాతం దాకా ఎథనాల్‌ను కలపవచ్చు.

దేశంలోని వెనుకబడిన రాష్ట్రాలలోని పైన పేర్కొన్న ప్రాంతాలలో 24గంటల పాటు సంవత్సరం పొడవునా విద్యుత్ సరఫరా చేయాలంటే అపారంగా డబ్బువెచ్చించి 100 కి.మీ విద్యుత్ సరఫరా లైన్లు ఏర్పాటు చేయవలసి వస్తుంది. సరఫరాలో నష్టాలు 30శాతం దాకా ఉంటాయి. మారుమూల ప్రాంతాలకు పెట్రోల్ సరఫరా చేయాలంటే 5000 కి.మీ దూరంలో ఉన్న ఇలాన్ నుంచి పెట్రోలియం ఉత్పత్తులు దిగుమతి చేసుకుని దానిని ముంబైలోని చమురు శుద్ధికర్మాగారాల్లో శుద్ధి చేసి 2000 కి.మీ దూరంలో ఉన్న మారుమూల ప్రాంతాలకు సరఫరా చేయాల్సి ఉంటుంది.

**15. చక్కెర ఎస్‌సిజడ్‌ల ఏర్పాటు :**

దీర్ఘకాలికంగా అంతర్జాతీయ మార్కెట్‌లో భారత్ చక్కెరకు అపారమైన అవకాశాలు ఉన్నందువల్ల భారత్ చక్కెర ఎస్‌సిజడ్‌లను అనుమతించవచ్చు. చక్కెర పరిశ్రమ లావాదేవీలు ప్రస్తుతం రూ.80,000కోట్ల దాకా ఉన్నాయి. 2020 నాటికి ఈ మొత్తాన్ని రూ.1,40,000కోట్లకు పెంచవచ్చు. చక్కెర రంగానికి రూ.25000 నుంచి రూ.300000 కోట్ల పెట్టుబడి అవసరం ఉంటె. దీనిని ప్రైవేట్ రంగం, ఎఫ్‌డిఐలో సమకూర్చవచ్చు. చక్కెరరంగం గ్రామీణ ప్రాంతాలలోని చక్కెర పరిశ్రమలు, నర్సరీలు, యంత్రాలు నడిపేరంగం, రవాణా, ఇతర ప్రాంతాలలో గ్రామీణ యువకులకు భారీ ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించగలదు.

**16. ప్రస్తుత నియంత్రణలు, ఆకాంక్షలు**

**లెవీ చక్కెర బాధ్యత/పిడిఎస్ చక్కెర సేకరణ :**

ఉత్పత్తి అయిన చక్కెరలో 10శాతం చక్కెరను ప్రభుత్వం లేవీ చక్కెర కింద సేకరిస్తుంది. కాని దీనికి మార్కెట్ విలువలో 60శాతం మాత్రమే చెల్లిస్తుంది. ఇది ఉత్పత్తి వ్యయం కన్నా తక్కువ కావడం వల్ల చక్కెర పరిశ్రమకు నష్టాలు రావడంతో రైతులను సరిగ్గా డబ్బు చెల్లించలేవు. దీనివల్ల 2011–12లోనే చక్కెర పరిశ్రమ రూ.2500–3000 అదనపు భారం మోయాల్సివచ్చింది. పిడిఎఫ్ చక్కెరకు రైతులు కూడా పరోక్షంగా సబ్సిడీ భరిస్తున్నట్టే లెక్క.

పడిఎస్ దా(్ర)ర దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న వారికి సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం ఆర్థిక భారాన్ని మోస్తున్న పరిశ్రమల్లో భారత్‌లో చక్కెర పరిశ్రమ ఒక్కటే, చక్కెర అమ్మకానికి

ప్రతినెలా కోటా నిర్ణయించిన పరిశ్రమ కూడా దేశంలో ఇదొక్కటే. ఈ పరిశ్రమకు అందుకే చక్కెర నిలవలేదా నగదు రాకపోకలు/నిధుల అందుబాటులో ఎలాంటి అదుపులేదు.

పిడిఎస్‌కు అవసరమైన చక్కెరను లెవీ పద్ధతిలో కాకుండా బహిరంగ మార్కెట్ నుంచి సేకరించాలని తోరాట్ కమిటీ సూచించింది. అయితే పేదలకు పిడిఎస్ ద్వారా చక్కెర సరఫరా కొనసాగించాలా లేదా అని నిర్ణయించుకోవాల్సింది ప్రభుత్వమే. అయితే పిడిఎస్ కోసం చక్కెర సేకరణ లెవీ పద్ధతిలో కొనసాగించి పరిశ్రమకు, రైతులకు నష్టాలు కలిగించకూడదు. అందువల్ల పిడిఎస్ అవసరాలకు కావాల్సిన చక్కెరను ప్రభుత్వం బహిరంగ మార్కెట్ ద్వారా సేకరించాలి.

చక్కెర ఫ్యాకల్టీలను లెవీ చక్కెర సరఫరా బాధ్యతనుంచి మినహాయించాలని అభ్యరిస్తున్నాం.

## 17. నిత్యావసర సరుకుల చట్టం నుంచి చక్కెర తొలగింపు

2006 నాటి 54 చట్టం ప్రకారం నిత్యావసర సరుకుల చట్టంలోని అనేక సరుకులను తొలగించారు. ఈ చట్టం 2007 ఫిబ్రవరి నుంచి అమలులోకి వచ్చింది. 1940లలో కొరత ఉన్నప్పుడు విధించిన కాంట్రాక్టర్లను ప్రస్తుత ప్రపంచీకరణ మార్కెట్ ధోరణికి అనుకూలంగా చాలా సరుకులను ఈ చట్టం పరిధినుంచి మినహాయించారు. ఈ దశలో చక్కెరను భిన్నమైన దృష్టితో చూడడానికి కారణం ఏదీ కనిపించదు. డబ్ల్యుపిఐ సూచిక ప్రకారం చక్కెరకు ఉన్న వెయిటేజీ 3.62% (ఆధారం 193–94) ఉంటే ఇప్పుడు రాని 1.67శాతానికి (ఆధారం 2003–04) తగ్గించారు.

చక్కెర వినియోగంలో 74% శీతలపానీయాలు, బిస్కట్లు, బేకరీ ఉత్పత్తులు, మిఠాయిలు వంటి వాటికి, అధికాదాయం ఉన్న కుటుంబాలు మాత్రమే వినియోగిస్తున్నాయని ఎ.సి.నీల్సన్ జరిపిన అధ్యయనంలో తేలింది. మిగత 26శాతాన్ని గృహోవసరాలకోసం వీడుతున్నారు. ఎక్కువ చక్కెరను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నందువల్ల దానిని నిత్యవసర సరుకుగా పరిగణించవలసిన అవసరమే లేదు. అందు వల్ల నిత్యావసర సరుకుల చట్టం పరిధినుంచి చక్కెరను తొలగించాలని అభ్యర్థిస్తుంది.

## 18.నియంత్రణ విడుదల యంత్రాంగం, రవాణా చట్టం

నెలవారీగా చక్కెర విడుదల చేసే యంత్రాంగం ద్వారా ప్రభుత్వం కృత్రిమంగా చక్కెర ధరను నియంత్రిస్తోంది. ఈధర చాలా వరకు ఉత్పత్తి ధరకన్నా తక్కువగా ఉండడం వల్ల చక్కెర పరిశ్రమకు నష్టాలు వస్తున్నాయి. దీని కారణంగా రైతులకు డబ్బుచెల్లించడంలో జాప్యం అవుతోంది. 2010–2011లో చక్కెర మిల్లుల వల్ల చక్కెర ధర క్వింటాల్‌కు రూ.200–300 మధ్య ఉంది. ఇది ఉత్పత్తి ధరకన్నా తక్కువ. 2011–12లో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతోంది.

ఈ కారణాలన్నింటి వల్ల చక్కెర పరిశ్రమలు డబ్బు పొదుపుచేయడం/అదనపు నిధులు సమకూర్చుకోవడం కుదరనందువల్ల సమయానికి రైతులకు గిట్టుబాటు ధర /తగిన ధర

చెల్లించ లేకపోతున్నాయి. ప్రతి సంవత్సరంలో ఈ కంట్రోళ్ల కారణంగా చెరకు ధర పెరుగుతోంది. దీనివల్ల దేశంలో చక్కెర ఉత్పత్తి దెబ్బతింటోంది.

మార్కెటింగ్ వ్యాపారానికి, నిర్వహణాసామర్థ్యానికి సంబంధించిన అంశం అందుకని సరళీకృత ఆర్థిక విధానాలను అనుసరిస్తున్న మన లాంటి వ్యవస్థలో పోటీతత్వం గల శక్తులకు చక్కెర ధరను వదిలేయడం మంచిది. చక్కెర అమ్మకం, పంపిణీ, విడుదల యంత్రాంగం, నిల్వలు ఉంచుకోవడంపై నియంత్రణలో ఉన్నందువల్ల భారీగా చక్కెరను వినియోగించుకునేవారిమీద, వ్యాపారుల మీద ప్రతికూల ప్రభావం పడుతున్నందువల్ల ఈ పద్ధతిని విడనాడడం మంచిది.

చక్కెర విడుదల యంత్రాంగాన్ని తొలగించాలనీ దీనివల్ల చక్కెర ఫ్యాక్టరీలు ఉత్పత్తి ధరకన్నా తక్కువధరకు అమ్మాల్సిన దుస్థితి తగ్గుతుందని అభ్యర్థిస్తున్నాం. ఆ పద్ధతిలో చక్కెర ఫ్యాక్టరీలు మార్కెట్ పరిస్థితులకు అనుకూలంగా చక్కెర అమ్మేస్వేచ్ఛ ఉంటుంది.

**19మొలాసెస్ మార్కెటింగ్, శుద్ధిమీద ఆంక్షలు తొలగించాలి :**

రసాయన పరిశ్రమలు, ఆల్కహాల్ తయారీ, ఇతర పరిశ్రమలకు మొలాసిస్ చాలా ఉపయోగకరమైన ముడి సరుకు ప్రస్తుతం ప్రభుత్వాలు మొలాసిస్ ధరలను శుద్ధిని, మార్కెటింగ్‌ను నియంత్రిస్తున్నాయి. చక్కెర పరిశ్రమలు సొంతంగా మొలాసిస్ శుద్ధి పరిశ్రమలను నెలకొల్పుకుని, దీనితో సంబంధం ఉన్న వారందరినీ ప్రయోజనం చేకూరేలాగా ఆంక్షలన్నింటినీ తొలగించాలని సిఐఎఫ్ఎ డిమాండ్ చేస్తోంది.

**20 దీర్ఘకాలిక ఎగుమతి విధానం :**

కంట్రోళ్లు కనక తొలగిస్తే ప్రస్తుతం చెరకు, చక్కెర ఉత్పత్తిలో ఎదుర్కొంటున్న ఎగుడుదిగుళ్లను కాలక్రమేణా అధిగమించవచ్చు. దిగుమతులు గనక అవసరం అయితే ముడిచక్కెర ద్వారా తీర్చుకోవచ్చు. అడ్వాన్స్ లైసెన్సింగ్ పథకం, లేదా ఓజిఎన్ ప్రకారం ఈ అవసరం తీర్చుకోవచ్చు ఇతర వంటలతో పాటు రైతులకు చెరకుకు తగిన ధర ఇవ్వడానికి అనువుగా సుంకం నిర్ణయించవచ్చు. దేశంలో అవసరమైన చక్కెర అందుబాటులో ఉండేట్టు చూడవచ్చు. దీర్ఘకాలిక ప్రాతిపదికపై భారత్ అంతర్జాతీయ మార్కెట్‌లో నమ్మదగిన చక్కెర ఎగుమతి దారుఆ ఉండేట్టు చూడవచ్చు. మనకంటూ ఒక బ్రాండ్ ఇమేజ్ ఏర్పాటు చేసుకోవచ్చు. దాని వల్ల భారీగా విదేశీమారక ద్రవ్యం సమకూరుతుంది.

**21. చక్కెర అభివృద్ధి నిధి:**

పునరావాసం, ఆధునీకరణ, విస్తరణ, అనుబంధ పరిశ్రమల ఆధారంగా వైవిధ్యం సాధించడం కోసం రూపొందించిన 1982నాటి చక్కెర సుంకం చట్టం ఆశించిన ఫలితాలు సాధించింది చక్కెర పరిశ్రమ, చెరకు రైతుల ప్రయోజనం కోసం చక్కెర అభివృద్ధి నిధిని కొనసాగించాలి.

**22. ఎథనాల్ ధరకు పెట్రోల్‌తో సంబంధం :**

ఎథనాల్, విద్యుత్ సహ ఉత్పత్తి ముఖ్యవర్ధిత ఉత్పత్తులు ఇవి కాలుష్య రహిత పునరుద్ధరణకు వీలైన వనము కనుక వీటిని పెంపొందింపచేయాలి.

ప్రస్తుతం పెట్రోల్‌లో ఎథనాల్ కలపడానికి దీర్ఘకాలిక విదానం ఏదీ లేదు. కానీ పెట్రోల్‌తో ఎథనాల్ కలపడం వాణిజ్య పరంగా లాభసాటి పర్యావరణ పరిరక్షణకు అనుకూలమైంది. దేశానికి ప్రయోజన కారి. దాని వల్ల అపారంగా ముడిచమురు దిగుమతి చేసుకునే అవసరం తగ్గుతుంది. కనుక విదేశీ మారక ద్రవ్యం మిగుల్చుకోవచ్చు.

ఎథానాల్‌ను మిళితం చేసే కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడం కోసం వివిధ రాష్ట్రాల మధ్య మొలాసిస్, ఎథనాల్ స్వేచ్ఛగా రవాణా చేయడానికి అనువుగా ఎథనాల్‌ను 'ప్రకటిత సరుకు'గా ప్రకటించాలి.

ఎథనాల్ ధరను నిర్ణయించడానికి డా॥సుమిత్ర చౌదరి నిపుణుల కమిటీ సూచించినట్టుగా ఎథనాల్ ధరకు పెట్రోల్ ధరలో ముడిపెట్టడానికి చేసిన సిఫార్సును అంగీకరించడంలో ప్రభుత్వం జాప్యం చేయడం వల్ల పెట్రల్‌లో ఎథనాల్‌ను 5% కలిపే కార్యక్రమంపై ప్రతికూల ప్రభావం పడుతోంది. ఎథనాల్‌కు అంతమధర నిర్ణయిస్తే ఎథనాల్‌కు సుస్థిరమైన ధర అందడంవల్ల మొలాసిస్‌కు రైతులకు మెరుగైన ధర వస్తుంది. చమురు కంపెనీలు ఎథనాల్‌కు సేకరించడం వల్ల వాటికి లీటర్‌కు రూ.20 మిగులుతుంది. 2011-12లో ఈ మిగులును రూ.200 కోట్లుగా అంచనా వేశాను. ఇది ఏయేటి కాయేడు పెరుగుతూ పోతుంది. ఈ లాభంలో కొంత వాటా వినియోగదారుడు కూడా అందజేసి లీటర్ పెట్రోల్ ధరను ఒక్క రూపాయి చొప్పున తగ్గించవచ్చు.

ఎథనాల్ ధరకు పెట్రోల్‌తో ముడిపెట్టడంవల్ల ఎథనాల్ తయారీ పెరుగుతుంది. కనక దానివల్ల విలువలైన విదేశీమారక ద్రవ్యం మిగులుతుంది.

**23. విద్యుత్ సహ ఉత్పాదన**

సవరించిన విద్యుత్‌చట్టం సులభంగా అందుబాటుకు అవకాశం కల్పిస్తుంది. అయితే అనేక సహ ఉత్పత్తి విభాగాలకు ఈ సదుపాయం కల్పించనందువల్ల ఈ విభాగాల రాష్ట్ర ప్రభుత్వాలతో 20 ఏళ్లపాటు వర్తించే దీర్ఘకాలిక ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాయి. విద్యుత్ ధరను అయిదేళ్లకు ఒకసారి సవరిస్తున్నారు.

విద్యుత్ పంపిణీ కంపెనీలు కొనే విద్యుత్తులో 10శాతం మళ్లీవాడుకోవడానికి అనువైన విద్యుత్ వనరుల నుంచి కొనాలని ఆదేశించడంతో పాటు అలాంటి కాలుష్య రహిత ఇంధనానికి ప్రోత్సాహకాలు ఇవ్వాలి.

**24.తప్పనిసరిగా చక్కెరను జనపబస్తాల్లో నింపే నిబంధన తొలగింపు :**

1987నాటి జనపనార పాకేజింగ్ సామాగ్రి చట్టాన్ని కొనసాగించడంవల్ల చక్కెర, ధాన్యాన్ని తప్పనిసరిగా జనపనార బస్తాల్లో నింపాల్సి రావడం వల్ల చక్కెర కర్మాగారాలపై అనవసర ఆర్థిక భారం పడుతోంది. జనపనార పరిశ్రమలకు రక్షణ కల్పించడం కోసం ఈ చట్టాన్ని

కొనసాగించడం అర్థరహితం.

చక్కెరధాన్యం ఉత్పత్తి పెరుగుదలకు అనుగుణంగా ముడిసరుకు ఉత్పత్తి పెరగడంలేదు.

2011 మార్చి 23 నుంచి జనపనార బస్తాల్లో చక్కెరనింపడాన్ని ప్రభుత్వం నిర్బంధం చేసినప్పటికీ ఈ బస్తాలకు కొరత ఉన్నందువల్ల ఇది ఖరీదైన వ్యవసాయ రంగంగా మారింది. ఉత్పత్తి అయ్యే చక్కెరలో 60% భారీ వినియోగదారులే ఉపయోగిస్తారు. ఈ జనపనార బస్తాల్లో జనపనారను శుద్ధిచేయడానికి వాడే చమురు అవశేషాలు, జనపనార పోగులు ఉంటాయి కనక భారీ వినియోగదారులకు జనపనార బస్తాలు ఆమోదయోగ్యంగా లేవు. 50 కిలోల హెచ్‌డిపిఇ బస్తాలకు, 50 కిలోలల జనపనార బస్తాల ధరతో భారీ తేడా (సుమారు రూ.20/-) ఉంది. దీనివల్ల

- కిలోచక్కెర ధర 40పైసలు పెరుగుతోంది.
- చక్కెర పరిశ్రమకు రూ.1000కోట్ల ఆదాయం తగ్గుతోంది.
- చెరకు రైతులు దాదాపు రూ.850 కోట్ల నష్టపోతున్నారు.

అందువల్ల జనపనార పాకేజీ సామగ్రి చట్టం (జిపిఎంఎ) నుంచి చక్కెర పరిశ్రమను పూర్తిగా మినహాయించాలని అభ్యర్థిస్తున్నాం.

# అధ్యాయం -2
# భారత రైతులు ఎందుకు ఆగ్రహిస్తున్నారు?

**25.1950-1990 మధ్య వ్యవసాయాభివృద్ధి**

1950-1970ల మధ్య రాష్ట్రాల ప్రభుత్వాలు నీటి పారుదల ప్రాజెక్టులు నిర్మించాయి. విద్యుత్ ప్రాజెక్టులు, రసాయనిక ఎరువుల కర్మాగారాలు ఏర్పాటు చేశాయి. వ్యవసాయ పరిశోదన చేశారు. మార్కెట్‌యార్డులు ఏర్పాటు చేశాయి. ఇలాంటి ఇతర సదుపాయాలు కల్పించినందువల్ల హరిత విప్లవం సాధ్యం అయింది.

1980లలో హైబ్రీడ్ విత్తనాలు, కృత్రిమ గర్భోత్పత్తి పద్ధతులు, ట్రాక్టర్లు, గొట్టపు బావులు అందుబాటులోకి వచ్చినందువల్ల సాగువిస్తీర్ణం, దిగుబడి పెరిగింది. 2000 సంవత్సరాలలో బిటిపత్తి వల్ల పత్తిదిగుమతి పెరిగింది. కాని ఉత్పాదకత మెరుగుపడడంతో పాటు రైతుల ఆదాయం పెరగలేదు. దీనికి కారణం పెట్టుబడి వ్యయం, వ్యాపార పద్ధతులపై ఆంక్షల కారణం.

**26 సేవారంగానికి, పారిశ్రామిక రంగానికే మేలుచేసి సరళీకరణ**

1990లో భారత ఆర్థిక వ్యవస్థను సరళీకరించినందువల్ల భారత్ అంతర్జాతీయ స్థాయిలో అపారమైన అభివృద్ధి సాధించగలిగింది. సరళీకరణను భారత్‌కు రెండవ స్వాతంత్ర్యంగా పోల్చవచ్చు. లైసెన్స్, కంట్రోళ్ల రాజ్యం వల్ల అన్ని రంగాలలోనూ అనుకున్న అభివృద్ధి సాధించలేకపోయాం. 40ఏళ్లపాటు కాలదోషం పట్టిన కార్లు వాడాం. టెలిఫోనో, స్కూటరో సంపాదంచడానికి నానాయాతన పడ్డాం. దీని వల్ల జాతీయాభివృద్ధి కుంటుపడింది.

సరళీకరణవల్ల సేవారంగం, పారిశ్రామిక రంగాలకు ప్రయోజనం కలిగింది. ఆ రంగాలు అధునాతన సాంకేతికతను సంతరించుకో గలినాయి. తక్కువ వడ్డీతో ఎఫ్‌డిఐతో సహా భారీ పెట్టుబడులను సమకూర్చుకోగలిగాయి. వృత్తిపరమైన యాజమాన్య పద్ధతులు అనుసరించ గలినాయి. అనేక రంగాల నుంచి ప్రభుత్వం వైదొలగింది. రోడ్డు, విమానాశ్రయాలు, కమ్యూనికేషన్లు తదితర రంగాలలో ప్రైవేటీకరణను ప్రోత్సహించింది. ఈ రంగాలు 1991-2010 మధ్య 8% నుంచి 10% అభివృద్ధి సాధించాయి.

దీనివల్ల సేవారంగం, పారిశ్రామికరంగం 1991 నుంచి 2011 మధ్య 8% నుంచి 10% అభివృద్ధి సాధించగలిగాయి. కాని ఈ అభివృద్ధి ఫలితాలను ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రభుత్వ రంగం, ప్రైవేట్ పరిశ్రమ, సేవారంగం, వృత్తి నిపుణలుకు మాత్రమే దక్కాయి. రాజకీయ నాయకులు సరేసరి.

**27 వ్యవసాయంపై కొనసాగుతున్న నియంతృణలు :**

సంస్కరణలకు సారధ్యం వహించి 12 ఏళ్ల పాటు (1991 నుంచి979 2004-11) అగ్రనాయకుడిగా ఉన్న డా॥మన్‌మోహన్‌సింగ్ ఏవో కొన్ని కారణాలవల్ల వ్యవసాయరంగ సంస్కరణల గురించి పట్టించుకోలేదు.

**28. రైతులకు సబ్సిడీల భ్రమ :**

రాజకీయ పార్టీలు/నాయకులు తాను రైతుల పరిరక్షకులనున్న భ్రమ కల్పిస్తున్నారు. రైతులకు సులభ వడ్డీని రుణాలు, సబ్సిడీదరలకు ఎరువులు కనీస మద్ధతుధర, సేకరణ, అనావృష్టి, వరదలు వస్తే సహాయం వంటి సదుపాయాలతో అందిస్తున్నాయని భారత ప్రభుత్వం చెప్పుకుంటూ ఉంటుంది.

నామమాత్రపు ధరకు సేద్యపునీరు అందిస్తున్నామనీ, ఉచిత/తక్కువ ధరకు విద్యుత్తు అందిస్తున్నామనీ, మార్కెట్‌యార్డ్ సదుపాయాలు, సబ్సిడీధరలను విత్తనాలు అందిస్తున్నామని రాష్ట్రాల ప్రభుత్వాలు చెప్పుకుంటాయి.

**రాజకీయ నాయకుడి లక్ష్యం అధికారం**

**ఉద్యోగి లక్ష్యం వేతనం**

**వ్యాపారి లక్ష్యం లాభం**

**రైతు అడగాల్సింది సబ్సిడీలు కాదు, లాభసాటి ధర**

సబ్సిడీలు ఇస్తున్నామన్న సాగుతో ప్రభుత్వాలు ఎప్పుడూ వ్యవసాయోత్పత్తుల ధరలను నియంత్రిస్తూ ఉంటాయి. కనీస మద్దతు ధర (ఎంఎస్‌సి) ఎప్పుడూ ఉత్పత్తి ధరకన్నా తక్కువే ఉండడం ఈ కింది పట్టికలో గమనించవచ్చు. ప్రతిరైతు ప్రతి పంటపై నష్టపోతూనే ఉంటాడు.

| సంవత్సరం | చెరకు | | వరి | | గోధుమ | | పత్తి | |
|---|---|---|---|---|---|---|---|---|
| | ఉత్పత్తి వ్యయం | ఎం.ఎస్పి | ఉత్పత్తి వ్యయం | ఎం.ఎస్పి | ఉత్పత్తి వ్యయం | ఎం.ఎస్పి | ఉత్పత్తి వ్యయం | ఎం.ఎస్పి |
| **2010** | **230** | **190** | **1250** | **930** | **1350** | **1200** | **3500** | **2500** |
| **2011** | **245** | **210** | **1355** | **1110** | **1500** | **1285** | **3900** | **3000** |

**29. వ్యవస్థీకృత రంగానికి బేరమాడే శక్తి.**

ప్రభుత్వ ఉద్యోగులు ఏడాదికి 180 రోజులు మాత్రమే పనిచేస్తారని పరిశీలనలో తేలుతుంది. వారు శనివారం, ఆదివారం, ప్రభుత్వ సెలవుల్లో పనిచేయరు. వారికి ఆర్జిత సెలవులు, వైద్యసెలవులు, ఇతర సెలవులు ఉంటాయి. వారి వేతనం అంటే భార్యాబిడ్డలకు ఆహారం, గూడు అందజేయడానికి అయ్యే ఖర్చు అంటే కుటుంబ పోషణకు అయ్యే ఖర్చు కూడా ఉ

ంటుంది. వారికి ఉన్న ఆరోగ్యసదుపాయాలనీ తల్లిదండ్రులతో పాటు కుటుంబ సభ్యులందరికీ ఆస్పత్రి ఖర్చులు ఇమిడి ఉంటాయి. వారు ఇళ్లు కట్టుకోవడానికి 4% లేదా సున్నా శాతానికి రుణాలు అందుతాయి. ప్రతి అయిదేళ్లకు ఒకసారి వారికి ప్రమోషన్లు వస్తాయి. అంటే వేతనం, ఇతర సదుపాయాలు వాటంతట అవే పెరుగుతాయి. ప్రతి అయిదేళ్లకు ఒకసారి ప్రభుత్వం వేతన సవరణ కమిషన్‌ను ఏర్పాటు చేసి వేతనాలు గణనీయంగా పెంచుతుంది. వారికి ఫించన్ కూడా వస్తుంది.

కనీస మద్దతు ధరను నిర్ణయించేటప్పుడు ప్రభుత్వం ఆరోగ్యం, విద్య, పిల్లల పెళ్ళిళ్ల కోసం రైతుల వృధ్యాప్య అవసరాల కోసం పొదుపును పరిగణలోకి తీసుకోదు.

వ్యవస్థీకృత రంగం శక్తి అపారమైంది. ఫ్యాక్టరీయో, సంస్థోలాభం సంపాదిస్తేనే ఇవ్వాల్సి ఉన్న బోనస్‌ను ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి మామూలు వేతనంగా మార్చేశారు. దేశజనాభాలో 10% కూడా లేని వ్యవస్థీకృత రంగంలోని వారు దేశంలో సకల అధికారాలను కబళించారు. దేశంలో కెల్లా శక్తిమంతులైన, ముఖ్యమంత్రి కూడా వారి అదికారాలను, ప్రత్యేక సదుపాయాలను తగ్గించడానికి సాహసించారు.

వ్యాపారం, వాణిజ్యం, పరిశ్రమలు, వృత్తులు, డాక్టర్లు, నటులు, కాంట్రాక్టర్ల వంటి ఇతర వ్యవస్తీకృత రంగాలలో అభివృద్ధి అనూహ్యంగా ఉంటుంది.

**30. దేశంలో కులాల స్థానంలో వర్గాలు**

వేలాది సంవత్సరాలపాటు దేశంలో ఆధిపత్యం చెలాయించిన కులాల స్థానంలో వర్గాలు వచ్చాయి. దేశంలో విశేష హక్కులున్న వర్గాలు ఉన్నతాధికారులు, డాక్టర్లు, నటులు, పైలెట్లు, ఇంజనీరు, న్యాయవాదులు, కాంట్రాక్టర్లు, బాంకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, శాస్త్రవేత్తలు, ఆర్థిక వేత్తలు, జర్నలిస్టులు, రాజకీయ నాయకులు మొదలైన వారే ఈ వర్గాల వారి మధ్య సన్నిహిత సంబంధం, సోదర భావం ఉంటుంది. తమ వేతనాలు, సదుపాయాలు ఉద్యోగావకాశాలు పెంచుకోవడం కోసం ఐక్యం కావడం, పోటీపడడంతో వీరు ఎంత మాత్రం వెనుకాడరు.

ఈ వర్గాలవారు భారత రాజ్యాంగాన్ని, తమ తోటి పౌరులకు అసౌకర్యం కలుగుతుందని ఏమాత్రం ఆలోచించకుండా తనుతోటివారిని కాపడడానికి సకల విధ ప్రయత్నాలు చేస్తారు. ఏ మార్గాన్ని అయినా అనుసరిస్తారు. వారు తమ వర్గం వారినే పెళ్లిళ్లు చేసుకుని తమకు మాత్రమే ప్రత్యేకమైన క్లబ్బులు, సంఘాలు ఏర్పాటు చేసుకుని, ఇతర కార్యకలాపాలు కొసాగించి చాలా సంతోషంగా ఉంటారు.

వ్యవస్థీకృత రంగానికి చెందిన ఈ వర్గాల వారు “నువ్వు నా వీపు గోకితే నేను నీవీపు నిమురుతాను” అన్న విధానం అనుసరిస్తారు. బంట్రోతులు, డ్రైవర్ల వంటి వారు సమ్మెచేస్తే పర్యవేక్షక స్థానాల్లో ఉన్నవారు ఎన్నడూ వ్యతిరేకించరు. ఎందుకంటే బంట్రోతుల వేతనాలు పెరిగితే తమకూ ప్రయోజనం కలుగుతుంది.

**31. రాజకీయాల అవగాహన–రాజనీతి అంటే ఏమిటి?**

రాజకీయ పాత్రలు, పరిశ్రమల లాంటివి, రాజకీయ నాయకులు వ్యవస్థీకృతరంగంలో మేనేజర్లు, సూపర్‌వైజర్లు, కార్మికుల లాంటివారు పరిశ్రమలలోనో, ప్రభుత్వంలోనో ప్రమోషన్లు, తదనుగుణంగా రాజకీయ నాయకులకు కూడా అలాంటి సదుపాయాలే కలుగుతాయి. ప్రయోజనాలు పొందడానికి వారు వ్యవస్థీకృత రంగానికి వారితో కుమ్మక్కు అవుతారు. ఉదాహరణకు మార్కెట్ యార్డులో కమిషన్ ఏజెంట్లకు రాజకీయ నాయకులతో ఎప్పుడు సంబంధం ఉంటుంది. మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ మారితే కమిషన్ ఏజెంట్లు నిక్కచ్చిగా ఆయన వాటా ఆయనకు అందజేస్తారు. దేశంలో ఇది అన్ని స్థాయిల్లోనూ కొనసాగుతుంది.

రాజకీయ నాయకులు ఎన్నడూ రైతుల సమస్యలను, ముఖ్యంగా రైతుల వంటి అన్యవస్థీకృత రంగ సమస్యలను తేగేదాకా లాగరు. కానీ రాజకీయ పార్టీలన్నీ వ్యవస్థీకృతరంగం వారి డిమాండ్లను ముక్తకంఠంతో సమర్థిస్తారు.

రాజకీయ పార్టీలు ప్రభుత్వ ఉద్యోగుల, కార్మిక సంఘాల డిమాండ్లను విధిగా సమర్థిస్తాయి. 2004, 2009లో 5, 6వ వేతన సవరణ కమిషన్ నివేదికలను ముక్తకంఠంతో ఆమోదించారు. కానీ ఇవే రాజకీయ పార్టీలు డా౹ఎంఎస్ స్వామినాథన్ కమిటీ నివేదికను అమలు చేయించడానికి ఉద్యమాలు చేయలేదు.

**32.రాజకీయ కార్యకలాపాల్లో రైతులు తమ పాత్రను పరిమితం చేసుకోవాలి :**

రోజువారీ వ్యవహారాల్లో రాజకీయ నాయకులతో లంకెపెట్టుకోకూడదని రైతులు అర్థం చేసుకోవాలి. ప్రజాస్వామ్యంలో ఒక పౌరుడిగా తన ఓటును ఉపయోగించుకోవాల్సి బాధ్యత తనకు ఉందని రైతులు అర్థం చేసుకోవాలి. (డబ్బు కోసం దాన్ని అమ్ముకోకూడదు). మహా అయితే రైతు తనకు నచ్చిన పార్టీ తరపుననో, అభ్యర్థి తరపుననో ప్రచారం చేయడానికో ఒకరోజో, ఒక వారమో వెచ్చించవచ్చు.

స్థానిక రాజకీయ నాయకులు, పార్టీల అధిపతులకు, జనానికి మధ్యలంకెలాంటి వారని కూడా రైతులు గుర్తించాలి. స్థానిక నాయకుడు తన పార్టీ నాయకుల సమావేశం కోసం జనాన్ని సమీకరించాల్సి ఉంటుంది. ఎన్నికల సమయంలో వీరే డబ్బు, మద్యం పంచేది నిజమే.

రాజకీయ వ్యవస్థ తను సమస్యలను పరిష్కరిస్తుందని రైతులు భావించడం మూర్ఖత్వమే, ప్రభుత్వ ఉద్యోగులు, కార్మిక సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, ఆటో యూనియన్లు, బాంకు యూనియన్లలాగా రైతులు కూడా కులం, మతం, రాజకీయ అనుబంధాలకు అతీతంగా సమైక్యం కావాలి. తను హక్కుల కోసం పోరాడాలి.

**33.ఎన్‌జిఓల ద్వంద్వ ప్రమాణాలు**

దేశం ఇప్పుడు అనేక ఎన్‌జిఓలకు కేంద్రంగా ఉంది. ఇవి ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ మొదలైన వాటి పరిరక్షణ సాకుతో రైతుల అభివృద్ధి కోసం చేపట్టే సకల కార్యక్రమాలు

వ్యతిరేకిస్తాయి. ఎన్‌జిఓలు నీటిపారుదల ప్రాజెక్టులను, అణువిద్యుత్ కేంద్రాలను, బయోటెక్నాలజీని (జిఎంఓలు) క్రిమిసంహారక మందులు, రసాయనిక ఎరువుల వాడకాన్ని, వ్యవసాయ ఉత్పత్తుల శుద్ధి కర్మాగారాలను, యాంత్రీకరణను, ప్రైవేట్‌రంగ పెట్టుబడులు మొదలైన వాటిని వ్యతిరేకిస్తాయి. ఈ ఎన్‌జిఓలు బహుళ జాతికంపెనీలు ఉత్పత్తి చేసే హైబ్రిడ్ విత్తనాలు, క్రిమిసంహారక మందులు, రసాయనిక ఎరువులు, యంత్రాలను రైతులు వినియోగించడాన్ని వ్యతిరేకిస్తాయి. ఈ ఎన్‌జిఓలు చిల్లర వ్యాపారంలో శీతలగిడ్డంగులు, ప్రాసెసింగ్ తదితర మౌలిక సదుపాయాల కల్పనలో ఎఫ్‌డిఐని వ్యతిరేకిస్తాయి.

కానీ అవే ఎన్‌జిఓలు బహుళజాతి కంపెనీలు తయారుచేసే ఔషధాలను మొబైల్‌ఫోన్లను, కార్లను వ్యతిరేకించవు. ఎందుకంటే వారు, వారి కుటుంబ సభ్యులు ఇవన్నీ లేకపోతే బతకలేవు.

- బొద్దింకలు, దోమలను నివారించడానికి ముంబై పౌరులు రూ. 250/- కోట్లు విలువైన క్రిమిసంహారకాలను వాడతారు.
- రైతులు కేవలం రూ. 200 కోట్ల విలువైన క్రిమిసంహారకాలనే వాడతారు.
- కానీ రైతులు వాడే క్రిమిసంహారకాల విషయంలో ఎన్‌జిఓలు నానాయాగీ చేస్తుంటాయి.

రైతు వ్యతిరేకులైన ఈ ఎన్‌జిఓల కార్యకర్తలు రైతులు తమ ఉత్పాదకతను ఎలా పెంచాలో, లాభసాటి ధర ఎలా సంపాదించాలో మాత్రం చెప్పవు, వారు స్వేచ్ఛ మార్కెట్ ఆర్థిక వ్యవస్థ నియంతృణను వ్యతిరేకించరు. శారీరక శ్రమను ఎలా తగ్గించాలో చెప్పవు. చీడపీడలు, ప్రకృతి విపత్తుల వల్ల పంటనష్టాల గురించి వీరు మాట్లాడారు.

**34. భారత్‌ను రక్షించేది సాంకేతికతలే :**

వైద్య సాంకేతిక పరిజ్ఞానం భారతీయుల ఆయుప్రమాణాన్ని పెంచుతుంది. బహులజాతి కంపెనీలు పరిశోధనచేసి ఔషధాలు ఉత్పత్తి చేసినందువల్లే పోలియో, ఆటలమ్మ, మలేరియా, పొంగ, క్షయ, క్యాన్సర్, ప్లేగ్ వంటి రోగాలను నయం చేయగలుగుతున్నాం. ప్రతిగృహిణి ఫెనాయిల్, దోమల మందులు, డిటెర్జెంట్లు మొదలైనవి ఆరోగ్య పరిరక్షణకు వాడుతూనే ఉంటుంది.

అయితే ప్రతి సాంకేతికత వల్ల ఇబ్బందులు ఉంటాయి. ఆంటీబయోటిక్ మందుల వల్ల కొంతకాలం దుష్ప్రభావం ఉంటుంది. డిడిటి కూడా అంతే. మొబైల్‌ఫోన్ వాడడం వల్ల మెదడులో కణితలు వస్తాయన అంటున్నారు. విద్యుదాఘాతాల వల్ల ఇంట్లోవాడే వంట గ్యాస్ వల్ల, ఇతర సాంకేతికతల వల్ల ప్రమాదాలు జరుగుతాయి. అంతమాత్రం చేత ప్రజలు వీటిని వాడకూడదని కాదు.

సంకరజాతి విత్తనాలు రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందులవల్లే ఆహారరంగంలో భారత్ స్వయం సమృద్ధం అయింది. కానీ భారత రైతులు 2012 తర్వాత కొత్త సవాళ్లు

ఎదుర్కోవాల్సి వస్తుంది. మన జనాభా 120కోట్ల (2010) నుంచి 150కోట్లకు (2050) పెరగనుంది. వ్యవసాయ భూమిని మౌలిక సదుపాయాల కోసం (నీటి పారుదల ప్రాజెక్టులు, రోడ్లు, గనులు మొదలైనవి), పరిశ్రమలకు, పట్టణీకరణకు వాడడం వల్ల వ్యవసాయ భూమి తగ్గిపోతోంది. మధ్యతరగతి భారతీయులు పాలు, మాంసం, కూరగాయలు ఎక్కువగా వాడుతున్నారు. రైతులు ఆహారం, పశువుల దానా, పశుగ్రాసం, ఇంధనం, ఉత్పత్తి చేయాల్సిందే. ఇది వ్యవసాయ విధానంపై చాలా ఒత్తిడి కలగజేస్తుంది.

ఈ సందర్భంలోనే విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారకాలు, సేద్యపునీరు, ఎరువులు, యంత్రాలు మొదలైనవాటినితో మెరుగు పరచుకోవాల్సిన అవసరం ఉందని రైతులు గ్రహించాలి. ఉత్పాదకతను, నాణ్యతను మెరుగుపరచడం కోసం అమెరికా, కెనడా, బ్రెజిల్, ఆస్ట్రేలియా వంటి ప్రజాస్వామ్య దేశాలలోనూ, చైనావంటి కమ్యూనిస్టు నియంత్రత్వం కొనసాగుతున్న దేశాలలోనూ రైతులకు ఆధునిక సాంకేతిక సదుపాయాలు అందజేస్తున్నారు.

**35. సాంకేతిక గొప్పఏమిటి? 30ఏళ్ల నుంచి భారత్ జిఎంఓలను వినియోగిస్తూనే ఉంది :**

30ఏళ్ల నుంచి మనం జన్యుమార్పిడి చేసిన కోడిమాంసం తింటూనే ఉన్నాం. ఈకోళ్లు గుడ్లుపెట్టవు. గుడ్లు పెట్టే కోళ్లయినా పిల్లలు చేయవు. పిండ సాంకేతికతతో గొర్రెలు, మేకలు ఉత్పత్తిచేస్తున్నాం. మానవుల కోసం పరిక్ష నాళికా శిశువుల సాంకేతికత కూడా వాడుతున్నాం. అందుకని సాంకేతికతను చూసి ఎవ్వరైనా ఎందుకు భయపడాలి. అమెరికా, చైనా, బ్రెజిల్ జిఎంఓలను వినియోగించి బంగాళాదుంపలు, మొక్కజొన్నలు, టామోటోలు, సోయా ఉత్పత్తి చేసి గత 20ఏళ్లుగా వినియోగిస్తూనే ఉనానయి. దాఅపు 20 మిలియన్ల భారత ఎన్ఆర్ఐలు ఆదేశాల్లో ఆ ఆహారాన్ని తిని హాయిగా ఆరోగ్యంగానే ఉన్నారు. మరి మనం ఎందుకు జిఎంఓ సాంకేతికతను చూసి భయపడాలి?

బిటిపత్తిని ప్రవేశ పెట్టడానికి ముందు భారతరైతులు కాండం తొలిచే పురుగును అదుపు చేయడానికి 15–20 సార్లు క్రిమిసంహారకాలు వడేవారు. బిటిపత్తి వచ్చిన దగ్గర నుంచి క్రిమిసంహారకాలు 34సార్లే వాడుతున్నారు. దీనివల్ల ఎకరాకు రూ. 10000 ఖర్చు తగ్గింది. ఉత్పాదకత 40శాతం పెరిగింది.

అన్ని పంటలకు, ముఖ్యంగా సంకరజాతి పంటలకు రైతులు ఎక్కువ మోతాదులో క్రిమిసంహారక మందులు, కీటక నాశినిలు వాడాలి. ప్రస్తుత సాంప్రదాయక సాంకేతికత చీడపీడల నుంచి కాపాడలేదు. భారత్‌లో 60శాత నేలలు వర్షాధారమైనవే. 30 మిలియన్ ఎకరాల సేద్యపు భూమి క్షారంతోనూ కూడినదే. సాంప్రదాయకమైన వ్యవసాయ పరిశోధన దీనికి అనువైన విత్తనాలు ఉత్పత్తి చేయలేదు. అందువల్ల భారత్ బయోటెక్నాలజీ (జిఎంఓలు) ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉంది.

**36 చిల్లర వ్యాపారం (సూపర్ బజార్లు)లో భారత రైతులకు ప్రత్యక్ష విదేశీ పెట్టుబడి ఎందుకు అవసరం?**

తోటల ఉత్పత్తులలో (పళ్లు, కూరగాయలు) 60శాతం సరైన నిర్వహణ లేనందువల్ల మార్కెటింగ్ సరిగ్గా లేనందువల్ల నష్టపోతున్నాం. ప్రస్తుతం కూరగాయలు, ఇతర ఆహార ఉత్పత్తులలో 5 నుంచి 7 మంది మధ్య దళారులు ఉన్నారు. ఖాదీ స్థాయి చిల్లర దుకాణాలు ఉంటే ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో ఇలాంటివి ఉంటే సమయానికి సేకరణ, శాస్త్రీయ పద్ధతిలోను సమర్ధంగా మార్కెటింగ్ సాధ్యం అవుతుంది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఉండే భారీ భారత్‌కు ప్రత్యేకమైన మామిడి, బొప్పాయి, పసుపు, మిర్చి, ఉల్లిపాయలు, తదితర పంటలకు విదేశీ మార్కెట్లను పెంపొందించ గలుగుతాయి. ముంబై, ఢిల్లీ, కలకత్తా, బెంగళూరు, హైదరాబాద్ వంటి పెద్దనగరాల్లోనే ఎఫ్‌డిఐతో భారీ చిల్లర వ్యాపారం ఏర్పాటు అవుతుందని రైతులు గ్రహించాలి. దేశంలో ఉన్న 5,00,000 గ్రామాల్లో ప్రస్తుతం ఉన్న వ్యాపారులే తమ కార్యకలాపాలు కొనసాగిస్తారు. అందువల్ల చిల్లరవ్యాపారంలో ఎఫ్‌డిఐ వల్ల చిన్న వ్యాపారులు దెబ్బతింటారన్న వాదన సరైంది కాదు.

**37. భారీ పెట్టుబడులు లేకుండా వ్యవసాయం పెంపొందరు :**

భవిష్యత్తులో భారతసేద్యరంగం అభివృద్ధి చెందాలంటే ప్రైవేట్ రంగ పెట్టుబడి, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి చాలా అవసరం. 2012 నాటి పరిస్థితి ప్రకారం 60% మంది రైతులు వ్షం మీదే ఆధారపడి సేద్యం చేస్తున్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలలోనూ విద్యుత్ సరఫరా 5 నుంచి 7 గంటల మేరకే (అవీ అర్ధరాత్రి) అందుబాటులో ఉంటుంది. ప్రాసెసింగ్ సవ్యంగా లేనందువల్ల 60%తోటల ఉత్పత్తి పనికి రాకుండా పోతోంది. చెరకు, మొక్క జొన్నలు, నూనె గింజలతో పెట్టుబడికి చాలా అవకాశం ఉంది.

1990లో సరళీకృత ఆర్థిక విధానాల తర్వాత భారత ప్రభుత్వం, రాష్ట్రాల ప్రభుత్వాలు, విమానాశ్రయాలు, రోడ్లు, విద్యుచ్ఛక్తి తదితర రంగాలలో ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తున్నాయి.

నదులలో 10లక్షల కోట్లు, ఇతర రంగాలలో 5 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టాలని సిఐఎఫ్ఎ డిమాండ్ చేస్తోంది. అణువిద్యుత్తు, వ్యవసాయ పరిశోధన ముఖ్యంగా బయోటెక్నాలజీ (జిఎంఓలు), యాంత్రీకరణ, ఆహార పదార్థాల శుద్ధి తదితర వ్యవహారాల్లో ప్రైవేట్ పెట్టుబడి, ఎఫ్‌డిఐ అవసరం.

**38 వ్యవసాయ రంగాన్ని విస్మరించిన సరళీకరణ :**

ప్రాంతీయ పార్టీల మద్దతుతో కొనసాగిన యుపిఎ, ఎన్‌డిఎ హయాంలో కొనసాగిన సరళీకరణ రైతులను విస్మరించింది. దీనికి కారణం ఏమిటంటే రైతులు ప్రధానమైన ఓటు బాంకు కాని రైతులు సమైక్యమైతే వారి ఆధిపత్యం తగ్గిపోతుంది. కనక రాజకీయ పార్టీలు వారిని సమైక్యం కానివ్వవు. ఎగుమతులు, దిగుమతులు, ధరల నిర్ణయం, సేకరణ మొదలైన విషయాలలో తమ పెత్తనం కొనసాగించడానికి రాజకీయ వ్యవస్థ వ్యవసాయ రంగంపై పట్టుకొనసాగించాలని ప్రయత్నిస్తుంది.

గ్రామీణ ప్రాంతాలలోని ఓటు బాంకులను కాపాడుకోవడానికి తద్వారా అధికారం నిలబెట్టుకోవడానికి రాజకీయ ప్రయోజనాలు ఎప్పుడు జనాకర్షిక పథకాలు, తాయిలాల మీదే ఆధారపడతాయి. రాష్ట్రాల స్థాయిలో రైతుల ప్రధానకేంద్రంగా ఉండే సహకార సంఘాలు, బాంకులు, చక్కెర ఫ్యాకల్టీలు, మార్కెట్ యార్డులను రాజకీయ ప్రయోజనాల కోసమే వినియోగిస్తుంటారు.

**39.సరళీకరణ రంగంలో రైతులను ఉపేక్షించినందువల్ల కలిగిన పరిణామాలు :**

ప్రభుత్వం ఆంక్షలు విధించినందువల్ల రైతులకు లాభసాటి ధర, అధిక పెట్టుబడులు, ప్రకృతి విపత్తులు ఎదురైనప్పుడు నష్టనివారణ సాధ్యం కాలేదు. దీనివల్లే వరి సాగు చేసే రైతులు బెంగాల్ వంటి రాష్ట్రాలలో ఆత్మహత్యలకు పాల్పడ్డారు. వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసిన తర్వాత ప్రతిఏటా 30,000 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతి ఏటా 40 మిలియన్ల ప్రజలు వలసలు వెళుతున్నారు. యువకులు వ్యవసాయ రంగంలో పని చేయడానికి ఇష్టపడడంలేదు. 46% మంది రైతులు వ్యవసాయం వదివేస్తున్నారు. వ్యవసాయాభివృద్ధి 2% దగ్గర స్తంభించి పోయింది.

**40. రైతుల పైజాతీయ కమిషన్ నివేదిక అమలు చేయకపోవడం :**

డా॥స్వామినాథన్ కమిటీగా ప్రసిద్ధమైన రైతులపై జాతీయ కమిషన్ సమస్యలన్నింటినీ కూలంకుషంగా చర్చించి దీర్ఘకాలిక పరిష్కార మార్గాలు చూపించింది. ఈ నివేదికలో ఉన్న ప్రధానమైన అంశం కనీస మద్దతుధరతో పాటు ఉత్పత్తి వ్యయంలో 50% రైతుకు అందచేయడం, నష్టాన్ని ఎదుర్కోవడానికి నిధి, భీమా, రాష్ట్రస్థాయి వ్యవసాయ కమిషన్లు ఏర్పాటు చేయాలని కూడా ఈ కమిషన్ సూచించింది. కాని యుపిఎ ప్రభుత్వం ఈ నివేదికను దాదాపు నిర్లక్ష్యం చేసింది.

ప్రభుత్వ ఉద్యోగులు అంటే రాజకీయ పార్టీలు ఎంతగా భయపడతాయంటే 5వ, 6వ వేతన సవరణ కమిషన్ నివేదికలను పాత తేదీ నుంచి అమలు చేశాయి.

**41. రైతు ఆత్మహత్యలకు పరిష్కారం :**

పంటలు విఫలం కావడం, తక్కువ ధర రావడం వల్ల రైతులు ఆత్మహత్యలకు పాల్పడతారు. చీడాపీడలు, అనావృష్టి, వరదలు మొదలైన వాటివల్ల పంటలు నష్టపోతారు. ఈ సమయంలో జిల్లా కలెక్టర్ 15 రోజుల్లోగా నష్టాన్నిత భర్తీ చ ఏసే అవకాశం ఉంది. నష్టపరిహారాన్ని భర్తీ చేయడానికి అవసరమైన మానవవనరులు, సామర్థ్యం కలెక్టర్‌కు ఉంటుంది.

ధర తక్కువ విషయానికి వస్తే ధర ఎంఎస్‌పి కన్నా తక్కువ స్థాయికి, పడిపోయినప్పుడు 24 గంటలలోగా జిల్లా కలెక్టర్ ధాన్యం సేకరించవచ్చు. ఉత్పత్తులను నిలువ చేయడానికి ప్రతిజిల్లాలో మార్కెటింగ్ సదుపాయాలు, రైస్ మిల్లులలాంటి ప్రైవేట్ వ్యవస్థలు అందుబాటులో ఉన్నాయి. ఈ విషయంలో కూడా ఉత్పత్తిని కొనడానికి కలెక్టర్‌కు అధికారం ఇవ్వాలి. ప్రభుత్వం చేయవలసిందల్లా జిల్లా కలెక్టర్ ఆధీనంలో రూ.15కోట్ల ఆవృత

నిధిని అందుబాటులో ఉంచడమే.

పైన పేర్కొన్న అంశాలలో రాష్ట్రప్రభుత్వ అధికారులు, కేంద్ర ప్రభుత్వ అధికారుల తనిఖీ వ్యవస్తకాల దోషం పట్టాయని సిఐఎఫ్ఎ భావిస్తోంది. ఈ వ్యవస్థరైతులకు ప్రయోజనకరమైంది కాదు. ఐఎఎస్ అధికారి అయిన జిల్లా కలెక్టర్‌కు కూడా కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు ఉండే సమర్ధతతో అసమర్థతతో ఉంటుందని సిఐఎఫ్ఎ భావిస్తోంది.

**42. భారత వ్యవసాయాన్ని భవిష్యత్తులో మెరుగు పరచడానికి వ్యూహాలు, కార్యక్రమాలు :**

ఎ. వ్యవసాయం, ఆహార పదార్థాల ప్రాసెసింగ్, నీటి పారుదల ఎగుమతులు తదితర సంబంధిత అంశాలకు ప్రత్యేకమైన కేంద్ర వ్యవసాయబడ్జెట్ ఉండాలి.

బి. సిఎసిపిని స్వయం ప్రతిపత్తి గల సంస్థగా మార్చిదాని సిఫార్సులను అమలు చేయాలి.

సి. ఉత్పత్తి వ్యయానికి 50శాతం కలిపి కనీస మద్దతు ధర ప్రకటించాలి.

డి. రూ. 15కోట్లను ఆవృతనిధిగా ఉంచి జిల్లా స్థాయిలో సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి.

ఇ. పంటనష్టం (చీడపీడలు, వరదలు, కరువులు, తుఫాన్లు) భర్తీ చేయడానికి రూ. 10కోట్లతో నష్టనివారణనిధి ఏర్పాటు చేసి జిల్లా కలెక్టర్‌కు అధికారం ఇవ్వాలి.

ఎఫ్. వ్యవసాయ ప్రణాళికను రూపొందించే అధికారం పంచాయతీరాజ్ సంస్థలకు, గ్రామ సభలకు ఇవ్వాలి.

జి. వ్యవసాయ యంత్రాలన్నింటికీ 50% సబ్సిడీ, 7% వడ్డీకి రుణాలు ఇవ్వాలి.

హెచ్. సహకార సంఘాలు, మార్కెట్ యార్డులు, పాలు, చక్కెర, తదితర సంస్థలను ప్రజాస్వామీకరించాలి.

ఐ. వ్యవసాయ పరిశోధన బడ్జెట్ 2% పెంచాలి.

జె. వ్యవసాయ పరిశోధన, విస్తరణ, రైతులకు శిక్షణ, భూసార పరీక్ష, నీటి పారుదల ప్రాజెక్టులు, శీతలగిడ్డంగులు, రెఫ్రిజెలేటెడ్ వాన్లు, ఆగ్రో ప్రాసెసింగ్ పరిశ్రమలకు ప్రైవేట్, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకోసం పన్నులు 200% రాయితీ ఇవ్వాలి.

కె. ప్రతి రాష్ట్రం వ్యవసాయ ప్రణాళిక కమిషన్ ఏర్పాటు చేయాలి.

ఎల్. ఎంజిఎన్ఆర్ఇజిఎ ను ఉత్పాదక కార్యక్రమంతో అనుసంధానించాలి.

ఎం. అమలు కాకుండా ఉన్న అన్ని నీటిపారుదల ప్రాజెక్టులను మూడేళ్లలోగా (2015కల్లా) పూర్తి చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఒక్కసారి పెట్టబడి సమకూర్చాలి లేదా పెట్టుబడి పెట్టడానికి ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించాలి.

– అదనపు సమాచారం కోసం సిఐఎఫ్ఎ షుగర్‌కేన్ కామాడిటీ కౌన్సిల్‌ను సంప్రదించండి.

## ఎ.సిఐఎఫ్ఎ ప్రతినిధి :

శ్రీ సత్నంసింగ్‌బె్రహో, పంజాబ్ (9814149077), శ్రీ రఘునాథ్ ఆర్ పాటిల్, మహారాష్ట్ర (09422406188); యోగేశ్‌దహియా, యుపి (0941016863); శ్రీ కె.ప్రభాకర్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ (9866399706); శ్రీగిరి, తమిళనాడు (09843613222); శ్రీ రాజ్ కుమార్, తమిళనాడు (09443538441); శ్రీ తణికాచలం, తమిళనాడు (09443127251); శ్రీ శాంతకుమార్, కర్నాటక (094480 6040); శ్రీ బసవరాజ్ ఇంగిన్, కర్నాటక (0944804733) శ్రీ జాయేశ్ పటేల్, గుజరాత్ (09924381999).

## బి) జాతీయ సహకార చక్కెర సమాఖ్య :

శ్రీ వినయ్‌కుమార్, మేనేజింగ్ డైరెక్టర్, సహకార చక్కెర ఫాక్టరీల జాతీయ సమాఖ్య లిమిటెడ్, ఫోన్ : 011-26263696/7; ఇ-మెయిల్ :----- శ్రీ సంజయ్ బాబద్, ఎండి, మహారాష్ట్ర షుగర్ ఫెడరేషన్; ప్రొఫెసర్ జయంతి లాల్ బి.పటేల్, ఛైర్మన్ సహకారి ఖండ్ ఉద్యోగ మండల్ లిమిటెడ్ (9825146591); శ్రీ అంకుశ్‌రావు టోపే, మాజీ ఎంపి, మహారాష్ట్ర (9422207200; 9881185111);

సి. భారత చక్కెర మిల్లులు సంఘం;

అబినాశ్ వర్మ, డైరెక్టర్ జనరల్, ఐఎస్ఎంఎ, మొబైల్ : 09910272662, 011-46037800, ఇ-మెయిల్ :

డి.ది షుగర్ టెక్నాలజిస్ట్ ఆసోసియేషన్ ఆఫ్ ఇండియా

డా॥జి.ఎన్.సి.రావు, అధ్యక్షులు, ఫోన్ :011-64645069-72,

ఇ-మెయిల్ :

## ప్రతిజ్ఞ

భారతీయ రైతులమైన మేము మా సొంతరైతుల సంస్థను ఏర్పాటు చేయడానికి నిశ్చయించుకున్నాం.

భారత్‌లోని రైతులు అందరూ ఒకే కుటుంబం అని మేం విశ్వసిస్తోంది. అందరూ ముక్తకంఠంతో తమ సమస్యలను వ్యక్తం చేయాలి.

గ్రామీణ భారతంలో ఆర్థికాభివృద్ధికోసం రైతుల సామాజిక సమానత్వం కోసం సమైక్యంగా కృషి చేస్తామి నేడు ప్రతిన పూనుతున్నాం. జై కిసాన్